ప్రజాశక్తి
అనంతపురం

సోమవారం
01.01.2018

పేజీలు : 16

HAPPY NEW YEAR 2018

2018 Happy Newyear



నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణాలు

లక్ష్యం కొండంత.. ఆచరణ గోరంత మంజూరైన మరుగుదొడ్లు 9378 పూర్తయినవి 8007

ప్రజాశక్తి-గుడిబండ

ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించి మహిళలు ఆత్మగౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరిట గుడిబండ మండలంలో 9378 మరుగుదొడ్లు మంజూరు చేసింది. వాటిని త్వరితగతిన పూర్తిచేయడానికి మండలానికి తాలూకా స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించి పంచాయతీలలో 4, 5, మండలస్థాయి అధికారులను నియమించి మరుగుదొడ్ల నిర్మాణంపై క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు అంగన్‌వాడీ, ఆశా, విఆర్‌ఒలు, గ్రామ కార్యదర్శులకు అవగాహన కల్పించి వాటి నిర్మాణాల్లో వివిధ శాఖల అధికారులను భాగస్వాములు చేశారు. మరుగుదొడ్ల నిర్మాణం మాత్రం లక్ష్యం కొండంత, ఆచరణ గోరంత అన్న చందంగా కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా 9378 మరుగుదొడ్లు మంజూరు కాగా అందులో ఇప్పటి వరకు 8007 పూర్తికాగా 1254 మరుగుదొడ్లు పునాదుల వరకు పూర్తి అయినట్లు మిగిలినవి 7317 వివిధ దశల్లో పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా 9278 మరుగుదొడ్లు మంజూరు కాగా అందులో పునాదులు వేసినవి పూర్తి అయినవి కలిపి కేవలం 2061 మరుగుదొడ్లు మాత్రమే పూర్తయినట్లు అధికార వర్గాల సమాచారం. ప్రభుత్వం మాత్రం ఒక పక్క ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించాలని వాటిని డిసెంబర్‌లోపు పూర్తిచేయాలని చేయకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని లబ్ధిదారులకు హెచ్చరిస్తున్నా చాలామంది లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకు రాకపోవడానికి నానా రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పలువురు అధికారులు మాత్రం ప్రభుత్వం ఒకొక్క మరుగుదొడ్డికి వెచ్చించి రూ.15వేలు మరుగుదొడ్డి నిర్మాణానికి సరిపోవడం లేదని మరుగుదొడ్డి నిర్మించుకుంటే ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తుందో లేదోనని లబ్ధిదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదేగాక గతంలో కొంతమంది లబ్ధిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులు రాకపోవడంతో చాలా మంది లబ్ధిదారులు మంజూరైన మరుగుదొడ్లను నిర్మించుకోవడానికి మక్కువ చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా నత్తనడకన సాగుతున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టి మండల వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపు వందశాతం మరుగుదొడ్లు నిర్మాణం పూర్తిచేయడానికి కృషిచేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.



నిర్మాణదశలో ఉన్న మరుగుదొడ్లు

జగన్‌ను కలిసిన బాలకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

చిత్తూరు జిల్లాలో చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రలో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసిపి నాయకులు పసుపుల బాలకృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం జగన్‌తో పాటు పాదయాత్రలో పాల్గొని వెంట నడిచారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితులపై అధినేతతో చర్చించారు. పార్టీ బలోపేతానికి తగిన కృషి చేయాలని బాలకృష్ణారెడ్డికి, జగన్ సూచించారు.

నేడు కిండర్‌గార్డెన్ డే

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో సోమవారం కిండర్ గార్డెన్ డే నిర్వహిస్తున్నట్లు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆదివారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన కిండర్ గార్డెన్‌డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత ఆట పాటలు, వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక క్రరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

2 నుంచి జన్మభూమి-మాఊరు

ప్రజాశక్తి-అమరాపురం

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ రామారావు కోరారు. ఆదివారం ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు మండలస్థాయి ఉపాధ్యాయులు, ఎంపిటిసి తదితరులకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం అవగాహన కల్పించారు. గ్రామాలలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, ఉపాధ్యాయులు, ప్రతినిత్యం ప్రభుత్వం అందించే పథకాలు తదితర వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సత్యనారాయణ, జడ్పీటీసీ రత్నమ్మ, నరసింహమూర్తి, మండల కన్వీనర్ శివరుద్రప్ప పాల్గొన్నారు.

డ్రెయినేజీ కోసం రోడ్డుపై బైఠాయింపు

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టనంలోని 21వ వార్డు మోతుకపల్లి గ్రామంలో డ్రెయినేజీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే డ్రెయినేజీలను ఏర్పాటు చేయాలని ఆదివారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మోతుకపల్లి, ఎస్సీ రిజర్వేషన్ వార్డు అని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు వచ్చినప్పటికీ వార్డు అభివృద్ధి చేయడం లేదన్నారు. కేవలం ఈ వార్డు ప్రాతినిత్యం వహిస్తున్న వ్యక్తి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన వ్యక్తి కావడం వల్ల అధికార పార్టీ నాయకులు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. బహిరంగ సభలో మాత్రం పార్టీలు కుల,మతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ప్రతిపక్ష పార్టీ వార్డులను పూర్తిగా విస్మరిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. దాదాపు గంటకుపైగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయిస్తుండటతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. వన్‌టౌన్ పోలీసులు నచ్చజెప్పినప్పటికి మున్సిపల్ అధికారులు వచ్చి హామీ ఇచ్చేంత వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. దీంతో మున్సిపల్ డిఇ రామ్‌ప్రసాద్‌రెడ్డి, టిపిఒ తులసీరాం అక్కడికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి ఇప్పటికే డ్రెయినేజీ సర్వే పూర్తి అయిందని రోడ్డునుంచి 100 అడుగుల డ్రెయినేజీ నిర్మాణం పూర్తి చేస్తున్నామని చెప్పారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు

ముగిసిన ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి-అమరాపురం

మండల కేంద్రంలోని హలుకూరు పంచాయతీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సర్పంచి నాగమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న, సీనియర్ టిడిపి నాయకులు హలుకూరు కాంతరాజు, మండల కన్వీనర్ శివరుద్రప్ప, జడ్పీటీసీ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదుగూరు, కాజీకుంట, హలుకూరు, చిట్నడుకు గ్రామాలలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో సిసి రోడ్లు, డ్రెయినేజీ, ఎన్టీఆర్ స్వగృహ పథకం, పింఛన్లు తదితర పథకాలను చేపట్టామన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రుణమాఫీతోపాటు డ్వాక్రా మహిళాసంఘాల సభ్యులకు డ్వాక్రా రుణమాఫీ తదితర పథకాలు ప్రవేశపెట్టారన్నారు. హలుకూరు గ్రామంలో ఎన్టీఆర్ సుజల శ్రవంతి తాగునీటిప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పి షాపు డీలర్లు నాగరాజు, శ్రీనివాస్, హనుమంతరాయ, రామన్న, ఎంపిటిసి రంగమ్మ, హనుమంతరాయ, నాయకులు నరసింహమూర్తి, ప్రకాష్, రవిప్రకాష్, కృష్ణమూర్తి, రాజు, మూర్తి, బసవేశ్వర్‌గౌడ్ ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఉగ్రనరసింహప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

జలవనరుల శాఖ ఎన్‌జిఒ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎన్‌జిఒ హోంలో ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు నరసయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రెడ్డి, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ సర్కిల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్‌దౌలా, సుధాకర్, ఇరిగేషన్ సర్కిల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రామక్రిష్ణ, నారాయణస్వామి, టిబిపి హెచ్‌ఎల్‌సి సర్కిల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, అనంతశయన, పుట్లూరు సుధాకర్, ఉమాశంకర్, సుధాకర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

టెక్నికల్ అధికారుల సంఘం

క్యాలెండర్ ఆవిష్కరణ : టెక్నికల్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన 2018 క్యాలెండర్ పంచాయితీ రాజ్ ఎస్‌ఇ సుబ్బారావు ఆవిష్కరించారు. ఆదివారం ఎస్‌ఇ కార్యాలయంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ, కార్యదర్శి అబ్దుల్ కరీం, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ, ఫైనాన్స్ కార్యదర్శి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ మసూద్‌వలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంఇఎన్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీలు గోవిందనాయక్, శివప్రసాద్, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ భానుప్రసాద్, ఇసి మెంబర్ లక్ష్మీనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా రంగడు బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా రంగడు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రంగడు గతంలో పరిగి, లేపాక్షి, అనంతపురం వన్‌టౌన్ స్టేషన్‌లలో ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. గత నెల ఎస్‌ఐ బదిలీలలో అనంతపురం వన్‌టౌన్ నుంచి హిందూపురం వన్‌టౌన్‌కు బదిలీ చేశారు. ఆదివారం బాధ్యతలు స్వీకరించిన రంగడు పట్టణ శాంతి భద్రతలే తన ప్రథమ కర్తవ్యంగా భావించి విధులు నిర్వర్తిస్తానన్నారు.

జిల్లా అభివృద్ధికి టిడిపి చేసిందేంటో చెప్పాలి

వైసిపి నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

రాష్ట్రంలో మీ ప్రభుత్వమే అధికారంలోకి ఉంది..కేంద్రంలో మీరు మద్దతిస్తున్న ప్రభుత్వమే ఉందని అయినా జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని వైసిపి నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఆయన మాట్లాడుతూ ధైర్యముంటే తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ అవినీతి పరుడని నిరూపించాలని టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా విభాగం నగర అధ్యక్షులు కృష్ణవేణి, కార్పొరేటర్ జానకి, యువజన విభాగం నగర అధ్యక్షులు వాసగిరి నాగ్, బిసి సెల్ నగర అధ్యక్షులు వాయల్రశ్రీనివాసులు, కుళ్లాయిస్వామి, షెక్షావలితో కలిసి సమావేశంలో మాట్లాడారు. తెలుగు యువత నాయకులు, జగన్‌ను అవినీతి బకాసురుడుగా సంబోధిస్తూ యాగం చేపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్‌కు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి బురద జల్లే కార్యక్రమాలు చేపట్టారని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో ఆడియో టేపులతో సహా దొరికింది మీ సీఎం చంద్రబాబునాయుడు కాదా అని ప్రశ్నించారు. జగన్ నిర్దోషి కనుకనే ధైర్యంగా జనంలో తిరుగుతున్నారని చెప్పారు. ఇకనైనా ఇలాంటి చౌకబారు ఆరోపణలు మానుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేసేలా 12 మంది టిడిపి ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.



మాట్లాడుతున్న వైసిపి నగర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి

మక్కా యాత్రలో పురం వాసి మృతి

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

పట్టణంలోని రహమత్‌పురం ప్రాంతానికి చెందిన అల్లాబకష్ మక్కాయాత్రకు వెళ్లి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. గత నెల యాత్రకు ఒక బృందంగా రహమత్ పురానికి చెందిన పలువురు మక్కా, మదీన యాత్ర వెళ్లారు. మక్కాయాత్రను పూర్తిచేసుకొని మదీనాలో ఉండగా అతనికి గుండెపోటుతో మృతిచెందారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపితే అక్కడే అంత్య క్రియలు చేయాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అల్లాబకష్ మదీనాలోనే అంత్యక్రియలు జరిపారు.

నాగరాజు మృతికి సంతాపం

అమరాపురం: మడకశిర ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు మీసాల నాగరాజు మృతిపై ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షులు ఎన్‌టిడి మూర్తి తదితరులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

ప్రజాశక్తి
అనంతపురం

ప్రమాదంలో అత్యవసరం

◆ మూలన పడ్డ 7 వాహనాలు

◆ వేతనాలు చెల్లింపుల్లో జాప్యం

◆ జిల్లాలో 108 నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం

వార్త 4లో

కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరం

అర్ధరాత్రి వరకు వేడుకలు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు సంబరాలు జరుపుకున్నారు. అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్‌తో పాటు జిల్లాలోని పలు పట్టణాల్లో ఈ సంబరాలు జోరుగా సాగాయి. గత ఏడాది మంచిని ఆస్వాదిస్తూ... చేదు జ్ఞాపకాలను చెరిపేస్తే కొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం మన సంస్కృతి కాదంటూ కొంత మంది చేసిన ప్రచారాలు సైతం పక్కకు తొలగిపోయాయి. పిల్లలు, పెద్దలు అందరూ తమతమ స్థాయిల్లో ఆదివారం సాయంత్రం నుంచి వేడుకల హడావుడిలో మునిగిపోయారు. నగరంలోని బేకరీ షాపులు, స్వీట్ షాపులు, బొకే దుకాణాలు కిటకిటాలాడాయి. ఇక బార్లు, మద్యం దుకాణాలు అర్ధరాత్రి వరకు తెరచి ఉండటంతో వ్యాపారం



వార్త 4లో



విద్యార్థిని అభినందిస్తున్న మహేష్‌బాబు

విద్యతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ఆ దిశగా అందరూ చదువుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గుత్తి రోడ్డులోని శర్మకాలనీలోని సుజాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అవినీతి వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా అధ్యక్షులు రాయల్ కొండయ్య, యోగా గురువు మహేష్ బాబు, గిన్నీస్ రికార్డు విజేత మహమ్మద్ ఇర్ఫాన్ పాల్గొని ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలని, జీవిత లక్ష్యాలను విజయంవైపు మళ్లించు కోవాలన్నారు. కార్యక్రమంలో సరోజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ ఇమ్రాన్, డ్యాన్స్ మాస్టర్ రేష్మా, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రొద్దం

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని బొక్సంపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. హరిజన మారతి(35) కుటుంబ కలహాలతో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బంధువులు తెలుసుకుని పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. పరిగిలో నివాసం ఉంటున్న ఆ వ్యక్తి రెండురోజుల క్రితం బొక్సంపల్లిగ్రామానికి విచ్చేసి ఈ సంఘటనకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా గ్యార్మీ వేడుకలు

ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినమైన గ్యార్మీ వేడుకలు ఆదివారం అనంతపురం పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని దర్గాలో జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీసు ముస్లిం సోదరులతో కలిసి ఎస్పీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్యార్మీ వేడుకల్లో భాగంగా ఎస్పీ చేతుల మీదుగా పోలీసు ముస్లిం సోదరులకు సుమారు మూడు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.మాల్యాద్రి, ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, ఎఆర్. అదనపు ఎస్పీ శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచి డిఎస్పీ బి.మల్లికార్జున, అనంతపురం డీఎస్పీ జె.వెంకట్రావు, ఏ.ఆర్. డీఎస్పీ చిన్నికృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సాకే త్రిలోక్‌నాథ్, సి.ఐ.లు రాఘవన్, శంకర్‌నాయక్, ఆరోహణరావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూర్యకుమార్, కార్యదర్శి రాజశేఖర్, ఇ.సి. సభ్యులు మసూద్ వలీ, గాండ్ల హరినాథ్, ఆర్.ఐ. వెంకటేశ్వరరావు, పలువురు ఎస్.ఐ.లు, ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

'జన్మభూమి'లో న్యాయం జరిగేనా ?

పింఛను, రేషన్‌కార్డుల కోసం జనం ఎదురుచూపు

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

ప్రతి పేద వాడికి న్యాయం జరిగేలా జన్మభూమి సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రామాలు, వార్డుల్లో జన్మభూమి కమిటీ సభ్యులు రాజకీయ అండదండలు ఉన్న వారికి మాత్రమే పింఛను, రేషన్ కార్డులు, ప్రభుత్వ ఫలాలు అందుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఐదవ సారి చేపట్టిన జన్మభూమిలో అర్హులకు న్యాయం జరిగేనా అని అర్హులు ఆశగా ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రేషన్‌కార్డు, పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు ఇస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో ఏ నియోజక వర్గానికి రానన్ని హిందూపురం నియోజకవర్గానికి దాదా పు 3500లు పింఛన్లు వచ్చాయి. ఇందులో ఎక్కువ శాతం అధికార పార్టీ నాయకులు అండదండలు ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. పింఛను మంజూరైన వెంటనే అధికార పార్టీ కౌన్సిలర్లకు ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని వారు సూచించిన వారందరికీ పింఛన్లు మంజూరు చేశారు అర్హత ప్రాతిపదికపై ఏ మాత్రం లబ్ధిదారుల ఎంపిక జరగడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా జనవరి 2 నుంచి మళ్లీ జన్మభూమి సభలు ప్రారంభం కానున్నాయి. దీంతో రేషన్‌కార్డులు, పింఛను, ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. వారికి న్యాయం జరిగేనా అన్న అనుమానాలు నెలకొన్నాయి.

ఇళ్ల స్థలాల సమస్య తీరేనా

పట్టణంలో ఇళ్ల నిర్మాణం కోసం జాగా లేని ఇళ్లు లేని నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్నారు. వారందరు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అనేక సార్లు దరఖాస్తులు చేసుకున్నారు. అదిగో చూస్తాం, ఇదిగో చూస్తాం అనడం మినహా ఇళ్ల స్థలాల పంపిణీ మాత్రం జరగడం లేదు. జనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించలేనప్పుడు ఈ సభలు ఎందుకన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రూరల్ మండలం, కొటిపి సమీపంలో దాదాపు వంద ఎకరాలకు పైగా ఇళ్ళు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలను కేటాయించి వారందరికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారు. ఈ భూమి నల్ల రేగడి భూమి కావడంతో ఇళ్ల నిర్మాణం చేసుకున్న ఎక్కువ కాలం ఉండవని, నల్ల రేగడి భూమి నివాస యోగ్యమైన భూమి కాదని ఆ సమయంలో ప్రజలు తిరస్కరించారు. అదే స్థలంలో దాదాపు 11వేల ఇళ్ల నిర్మాణం జిప్లస్ 3 భవనాలు నిర్మించి పెద్ద టౌన్ షిప్ ఏర్పాటు చేసి ఇళ్లు లేని నిరుపేదలందరికీ కేటాయించాలని అధికార పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ప్రజలు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొంటున్నారు. అయితే పట్టణానికి దాదాపు 8 కిలోమీటర్లు దూరంలో వుండడం వలన ప్రజలు అక్కడికి వెళ్తారా లేదానన్న అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

నూతన పద్ధతిలో జన్మభూమి

2వ తేదీ నుంచి జరిగే జన్మభూమిలో పట్టణం నుంచి అన్ని వార్డులలో, ఆయా పంచాయతీలలో అన్ని పంచాయతీలలో ప్రత్యేక అధికారి ఉండాలని జన్మభూమి జరిగే వార్డు, పంచాయతీలు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండే విధంగా రూపొందించారు. అధికారుల కొరత సమస్య వెంటాడుతున్నప్పటికి ఆయా వార్డులు, పంచాయతీలలో అధికారులను అందుబాటులో ఉంచి జన్మభూమి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుండడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎండుతున్న పప్పు శనగ

పెట్టుబడి కూడా వచ్చేలా లేదు
నష్టపోతున్న రైతులు

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

మండలంలోని పలు గ్రామాల్లో పప్పు శనగ ఎండిపోతోంది. మండల పరిధిలోని అడదాకులపల్లి, మావటూరు, బండ్లపల్లి, నాగలూరు, సత్తారుపల్లి గ్రామాల్లో సాగుచేసిన శనగ పంట కళ్ల ఎదుటే ఎండిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2017 నవంబర్ నెలలో వర్షాలు లేక శనగ పంట దెబ్బతింది. డిసెంబర్ నెల నుంచి మూడువారాలుగా ఎండ అధికమైన పొలాల్లో సాగుచేసిన శనగ పంట పూర్తిగా ఎండిపోయింది. దాదాపు 2500 ఎకరాల్లో సాగు చేశారు. ఎకరాకు రూ.20 నుంచి 25వేల వరకు ఖర్చు పెట్టామని తెలిపారు. కౌలు రైతులు అయితే రూ.26వేల వరకు ఖర్చు వచ్చిందంటున్నారు. ఈ ఏడాది శనగ పంట బాగా దిగుబడి వచ్చిందని ఆశించి సాగుచేశామంటున్నారు. పంట సాగుచేసిన తర్వాత వర్షంలేక అధిక ఎండలతో పూర్తిగా నష్టపోయామన్నారు. ఫసల్ బీమా పథకంలో అక్టోబర్ నుంచి చివరిదాకా ఇచ్చామన్నారు. రెన్యువల్‌కు గడువు ముగిసిపోవడంతో డిడిల రూపంలో చెల్లించామని తెలిపారు. అనేకమంది రైతులు శనగ పంట ఇన్సూరెన్స్‌కు డబ్బులు కట్టలేకపోయామన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రజాసమస్యలను వెలికి తీస్తున్న ప్రజాశక్తి

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బికె



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ప్రజాశక్తి-పరిగి

ప్రజాసమస్యలు వెలికితీస్తూ నిజాయితీగా నిర్భయంగా వార్తలను ప్రచురించే సామర్థ్యం ఒక్క ప్రజాశక్తికి మాత్రమే ఉందని పెనుకొండ ఎమ్మెల్యే బికె పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం పరిగి మండల కేంద్రంలోని వైశ్యభవన్‌లో ప్రజాశక్తి దినపత్రిక 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో కార్పొరేట్ పత్రికలకు పోటీగా ప్రజాశక్తి పత్రిక నిలబడి కార్మిక, కర్షకుల పక్షాన నిలబడి ప్రజాసమస్యలను వెలికితీస్తుండటం అభినంద నీయమన్నారు. ఇదే సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యనారాయణ, జడ్పీటీసీ సూర్యనారాయణ, కన్వీనర్ గోవిందరెడ్డి, నర్సయ్య, సర్పంచి ఈశ్వరప్ప, సుధాకర్‌రెడ్డి, నంజుండప్ప, హనుమయ్య, ప్రజాశక్తి సిబ్బంది హరిప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే బిజెపి ధ్యేయం

భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అంకాల్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కల్చరల్

రైతుల అభివృద్ధే బిజెపి ధ్యేయమని భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అంకాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భారతీయ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అంకాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలోని రైతుల సమస్యలను కిసాన్ మోర్చా నాయకులు గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించా లన్నారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తే బిజెపి మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు, నాయకులకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేబినెట్ సమావేశంలో రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ సించాయ్ యోజన పథకాన్ని ప్రారంభించి రూ.50 వేల కోట్లు కేటాయించి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. భూమికి కూడా ఆరోగ్య కార్డులను పంపిణీ చేసిన ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. బిజెపి అధికారం చేపట్టిన అనంతరం ఫర్టిలైజర్స్ నియంత్రణ చట్టాన్ని అమలు చేయటం వల్ల క్రిమిసంహారక ధరలు దిగివచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా కిసాన్ మోర్చ ప్రెసిడెంట్ గంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా విస్తారక్ వెంకటేశ్వరరావు, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.వెంకటశివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, దొడ్డ రంగయ్య, ఓబులయ్య రామోహన్, చెన్నారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నగర అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంకాల్‌రెడ్డి

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వం వహిస్తే చర్యలు

కలెక్టర్ జి.వీరపాండియన్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మరుగుదొడ్ల నిర్మాణంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి.వీరపాం డియన్ అధికారులను హెచ్చరించారు. ఆదివారం కలెక్టరేట్ ఎన్‌ఐసి నుంచి ఉరవకొండ నియోజక వర్గం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరుగు దొడ్ల నిర్మాణంలో ఉరవకొండ నియోజక వర్గం లో చాలా వెనుకబడి ఉన్నారని తెలిపారు. నూతన సంవత్సరంలో ఉరవకొండ నియోజకవర్గం ఓడిఎఫ్‌గా తీర్చిదిద్దాలన్నారు. జెసి- 2 సయ్యద్‌ఖాజామొహిద్దీన్ మాట్లా డుతూ ప్రతి వారం 2 గ్రామ పంచాయతీలను ఓడిఎఫ్‌గా ప్రకటించాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సిఇఒ శోభాస్వరూప రాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ హరేరామ్ నాయక్, ఆర్డీఓ మలోల తదితరులు పాల్గొన్నారు.

భారీగా గుట్కా స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, గుట్కాప్యాకెట్లు

రాప్తాడు : మండల పరిధిలోని మరూరు టోల్ గేట్ సమీపాన గొల్లపల్లి గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న గుట్కాను పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. బెంగళూరు నుంచి అనంతపురం మీదుగా కర్నూలుకు తరలిస్తున్న గుట్కాను స్వాధీనం చేసుకుని ఏడుగురిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వెంకట్రావు, సిఐ రాజేంద్ర యాదవ్, ఎస్ఐ ధరణీబాబు, ఎస్ఐ అబ్దుల్ కరీం విలేకరులకు వెల్లడించారు. ధర్మవరానికి చెందిన శ్రీనివాసులు, రాగులపాడు ఉమాపతి, అంకే మురళీ, మావటూరు అరవింద గుప్తా, ఫొటో గంగాధర, కర్నూలుకు చెందిన కె.వెంకటేశ్వరరావు, మంగళి నాగ ప్రసాద్ బృందంగా ఏర్పడి గుట్కాను తరలిసుతండేవారు. వీరిలో గజం శెట్టి శ్రీనివాసులు గుట్కా సరఫరా చేసే బెంగళూరు నగరానికి చెందిన గౌడ అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకున్నాడు. వీరిద్దరూ కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు, ప్రసాద్‌లకు గుట్కా అమ్మేవారు. వీరికి ధర్మవరానికి చెందిన అంకే మురళీ, ఉమాపతి వాహనాలను సమకూరుస్తూ డ్రైవర్లుగా వెళ్లేవారు. వీరికి తోడుగా అరవింద గుప్తా, ఫొటో గంగాధర్ కూడా అదే వాహనాల్లో వెళ్లేవారు. గుట్కాను సరఫరా చేస్తున్న వాహనానికి ముందు ఎస్కాట్ వాహనంగా మరో వాహనం వెళ్తూ పోలీసుల కంట పడకుండా దొంగగా గుట్కాను తరలిస్తుండేవారు. ఈ క్రమంలో మరూరు టోల్ ప్లాజా దాటిన తర్వాత గొల్లపల్లి జాతీయ రహదారి వద్ద 44 గుట్కా సంచులను కర్నూలుకు చెందిన వారి వాహనంలోకి మారుస్తుండగా అదే సమయంలో అటుగా వెళ్లిన రాప్తాడు ఎస్ఐ అనుమానంతో పట్టుకున్నారు. వాహనాలను తనిఖీ చేయగా అందులో 44 గుట్కా సంచులు దొరికాయి. వీటి విలువ రూ.7.60 లక్షలు ఉంటుందని పోలీసులు చెప్పారు. గుట్కా సంచులతో పాటు, రూ.4.50 లక్షల నగదు, రెండు కార్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

అనంతపురం బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల వివరాలు....

1. హైదరాబాద్(వయా కర్నూలు)
8:00, 8:30, 11:30, 12:20, 14:00,14:30, 15:30, 20:00, 20:30, 21:00, 21:30, 21:45, 22:00, 22:15, 22:30, 22:45, 23:00, ఇంద్ర ఎ/సి: 23:00,

2, శ్రీశైలం (వయా కర్నూలు)
8:40,21:15,22:30,23:30

3.విజయవాడ(వయా కర్నూలు)
18:00, 18:45, 20:30, ఇంద్ర ఎ/సి: 19:30, కాకినాడ(నంద్యాల, విజయవాడ): 15:00

4. విజయవాడ(వయా నంద్యాల)
18:45, 19:30, 20:45, 22:00

5.చెన్నై(వయా చిత్తూరు)
19:00, 20:00, 21:00, 21:45,

6. చెన్నై (వయా తిరుపతి)
20:30, 21:30

7. వేలూరు(వయా చిత్తూరు) 21:30

8. కుప్పం (వయా మదనపల్లి)
22:30, 23:30

9.పలమనేరు (వయా మదనపల్లి)
9:15, 10:15, 11:15, 12:15, 13:30, 14:15, 15:30, 16:30, 17:15

10.బ్రహ్మంగారి మఠం 06:00

11. బద్వేలు (వయా ప్రొద్దుటూరు)
05:00, 12:30, 13:30

12.ప్రొద్దుటూరు (వయా తాడిపత్రి) 06:50, 14:30, 15:30, 16:15

13. నెల్లూరు (వయా తాడిపత్రి, జమ్మలమడుగు)
09:00

14. ఒంగోలు (ప్రొద్దుటూరు, నెల్లూరు)
20:00, 21:00, 22:00

15.నంద్యాల (వయా తాడిపత్రి)
06:15, 08:15, 11:00

16. ఒంగోలు(వయా నంద్యాల)
16:15

17. ఆదోని (వయా గుత్తి)
09:30, 10:30, 12:00, 12:30, 14:00, 14:30, 15:30, 17:30

18. మంత్రాలయం (వయా ఆదోని)
07:30, 08:45, 11:30, 13:00, 23:00

19. తిరుపతి (వయా కదిరి, మదనపల్లి)
06:45,09:30, 10:30, 12:00, 14:00, 15:30, 16:30, 21:30, 22:00, 23:00, 23:30

20.బెంగుళూరు(వయా చిక్‌బళ్లాపూర్)
04:30,5:15, 05:45, 06:15, 05:45, 07:15, 07:45, 08:45, 09:15, 09:45, 10:15, 10:45, 11:30, 12:00, 12:30, 13:15, 13:45, 14:00, 14:30, 15:30, 16:30, 17:00, 17:45, 18:30, 20:30, 21:00, 22:30, 23:30, 23:30, 23:45, 23:59

21.బెంగుళూరు(వయా హిందూపురం)
09:00, 13:45, 16:00, 23:15, 23:45

22.హిందూపురం (వయా పెనుకొండ) ఉదయం 5:00 గంటల నుంచి రాత్రి 20:30 గంటల వరకు ప్రతి అర్ధగంటకు ఒక బస్సు కలదు.

23. కడప (వయా తాడిపత్రి)
05:00, 05:30, 06:00. 06:30, 07:00, 07:15, 08:00, 08:30, 08:50, 09:15, 09:40, 10:00, 10:15, 11:00, 11:30, 12:00, 13:00, 15:00, 17:00, 17:30, 18:15, 19:00

23. రాజంపేట (వయా తాడిపత్రి, కడప)
12:30, 13:15, 15:45

24. రాజంపేట (వయా కదిరి, రాయచోటి) 06:15, 12:30,

25. కడప (వయా పులివెందుల)
05:30, 10:30, 12:45, 13:45

26. పులివెందుల (వయా పార్నపల్లి)
07:30, 11:00, 12:15, 13:45, 15:30,17:30

27. పులివెందుల (వయా ముదిగుబ్బ)
09:30, 13:45

28. పుట్టపర్తి (వయా ధర్మవరం)
03:30,04:30, 05:30 ఆరువాత ఉదయం 6 గంటల నుంచి రాత్రి 20:30 గంటల వరకు ప్రతి గంటలకు ఒక బస్సు కలదు.

29.బళ్లారి (వయా ఉరవకొండ)
ఉదయం 5 గంటల నుంచి రాత్రి 18:00 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు కలదు. ఆ తరువాత 18:30, 19:30, 20:30

ఆటోలు సీజ్

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

పట్టణంలో ఆదివారం నిర్వహించిన వాహనాత తనిఖీలో భాగంగా 35 ఆటోలను సీజ్ చేసినట్లు సిఐ చిన్నగౌస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆటోలను సీజ్‌చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి గుంతకల్లు వాహన తనిఖీ ఇన్స్‌పెక్టర్ మాధవరెడ్డితో లైసెన్స్ ఇప్పిస్తామన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని ఎ.కొండాపురం గ్రామం తాడిపత్రి–అనంతపురం రహదారిపై ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు సరిగ్గాలేని 42 వాహనాలకు రూ.6370 అపరాధరుసుమును విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

యాచకుడు మృతి

ప్రజాశక్తి -ముదిగుబ్బ

మండల కేంద్రంలోని జామియా మసీదు ఆవరణం బయట గత కొన్నిరోజులుగా భిక్షం ఎత్తుకుని జీవిస్తున్న యాచకుడు శనివారం రాత్రి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి ముస్లిం కావడంతో మసీదు పెద్దలు మత పెద్దలు ఎఎస్ఐ భాస్కర్ రాజు ఆధ్వర్యంలో ముస్లిం సాంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు చేశారు.

తగ్గిన నేరాలు: సిఐ


ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపటంతో నేరాలు తగ్గుముఖం పట్టాయని సిఐ చిన్నగౌస్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ స్థానిక ఎస్ఐ నగేష్‌బాబుతో కలసి ప్రజాశక్తితో మాట్లాడారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పూర్తిస్థాయిలో నేరాలు తగ్గాయని చెప్పారు. ఉరవకొండలో మట్కాను నిర్మూళనకు చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా పలువురు మట్కా నిర్వాహకులను జిల్లా నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. పల్లెల్లో శాంతి, భద్రతలకు విఘాతం కలుగకుండా నేరాలను అదుపుచేసినట్లు చెప్పారు.

వాతావరణం


అనంతపురం	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
గరిష్టం	44	40	44	42	42	35	35
కనిష్టం	37	37	38	33	36	30	30

కోడి గుడ్డు ధరలు




అనంతపురం	హిందూపురం	కదిరి
రూ.6.20	రూ.6.30	రూ.6.50
ధర్మవరం	**కళ్యాణదుర్గం**	**పెనుకొండ**
రూ.6.30	రూ.6.40	రూ.6.40

కోడి మాంసం ధరలు



రకం	హోల్‌సేల్	విత్ స్కిన్
బ్రాయిలర్	180.00	190.00

బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 2,900 (గ్రాము) : 29,000 (10గ్రా)
22 క్యారెట్లు : 2,840 (గ్రాము) : 28,400 (10గ్రా)
వెండి : 44.00 (గ్రాము) : 44,000

వైద్య సమాచారం

స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉదయం 8.00 గంటల నుండి 12.30 గంటల వరకు ఓపీ చీటీలను రోగులకు అందజేస్తారు.

జనరల్ మెడిసన్: డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ భీమసేనాచారి, యాసర్ అరాఫత్, వెంకట హరీష్.

చిన్నపిల్లల విభాగం: డాక్టర్ రాంకిషోర్, డాక్టర్ పి.రాము, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ హేమలత.

చర్మ వ్యాధుల విభాగం: డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ శ్రీనివాసులు, బలరామిరెడ్డి, డాక్టర్ శ్రీదేవి.

మానసిక వ్యాధుల విభాగం : డాక్టర్ ప్రభాకర, డాక్టర్ శారద.

జనరల్ సర్జరీ విభాగం: డాక్టర్ శివశంకర నాయక్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ రమణబాయి, డాక్టర్ రాజశేఖర్.

ఆర్థో విభాగం : డాక్టర్ సతీష్, డాక్టర్ శివశంకర మూర్తి, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద బాబునాయక్.

ఇఎన్‌టి విభాగం : డాక్టర్ నవీద్, డాక్టర్ రాజేష్‌కుమార్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ రాఘవేంద్ర.

కంటి విభాగం : డాక్టర్ భానుమూర్తి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ పద్మావతి, డాక్టర్ ప్రసాద్.

గైనిక్ విభాగం : డాక్టర్ పద్మజ, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ నిస్సార్ బేగం, డాక్టర్ ప్రసన్న భారతి.

దంత విభాగం : డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ జగన్‌మోహన్

శ్వాసకోశ విభాగం: డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ సౌజన్యలక్ష్మి.

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమోట	05	మునగ(కట్ట)	30
వంకాయ	18	ఆకుకూరలు (కట్ట)	05
బెండ	30	కంద	32
పచ్చిమిర్చి	25	బీట్రూట్	45
కాకర	42	కీరదోస	28
బీర	30	బీన్స్	40
కాలీఫ్లవర్	32	కాప్సికం	42
క్యాబేజీ	35	చింత	95
క్యారెట్	60	గుమ్మడి	25
దొండ	30	బూదిదగుమ్మడి	24
బంగాళాదుంప	25	ఉసిరి	30
ఉల్లి	50	గోంగూర (కట్ట)	5
గోరుచిక్కుళ్లు	20	చిలగడదుంప	15
దోస	22		
పెద్దసోర	20	నిమ్మ (నూటికి)	60
అరటి	8	బొప్పాయి	25
చిక్కుళ్లు	30	కొత్తిమీర	20
అల్లం	65	పుదీనా	20
వెల్లుల్లి	50	మామిడి	

నేటి సినిమా



అనంతపురం

శాంతి : జవాన్, **సుధ** : మళ్లీరావా
గంగ : కుటుంబకథాచిత్రం, **గాయిత్రి :** సీత
గౌరి : సప్తగిరి ఎల్ఎల్‌బి, **గౌతమి** : ఉందా.. లేదా..
త్రివేణి : టెన్, **తరంగిణి** : జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ **తేజస్విని** : ప్రేమపందెం, **నీలిమ** : గరుడవేగ,
ఎస్‌వి సినీమాక్స్ : ఆక్సిజన్

ధర్మవరం

రంగా సినీ సెంట్రల్ : హలో, ఎమ్‌సిఎ, టైగర్, జవాన్
లక్ష్మినారాయణ : సప్తగిరి ఎల్ఎల్‌బి
విజయలక్ష్మి: ఖాకీ , **లక్ష్మీచక్రవర్తి** : ఇంద్రసేన
వరలక్ష్మి : రంగీలా **సిద్ధార్థ :** జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్

ముదిగుబ్బ

శివ : హలో, ఎంసిఎ

మొదటి పేజీ తరువాయి

కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరం

జోరుగా సాగింది. రెస్టారెంట్లు, బార్లు సైతం నూతన సంవత్సరాలవేడుకలతో అంభరాన్ని అంటాయి. సరిగ్గా రాత్రి 12 గంటలకు అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద యువత, పెద్దలు అందరూ పెద్దఎత్తున గుమికూడి కేకులు కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కొత్త సంవత్సరం అందరికీ మంచి చేకూరాలంటే అభినందనలు వెల్లువెత్తాయి. మద్యం సేవించిన వారు కొంత మంది శృతి మించి వ్యవహరించడం కూడా జరిగింది. వారందరినీ నియంత్రించడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. మొత్తానికి నూతన సంవత్సర వేడుకలు అంభరాన్ని అంటే విధంగా సాగాయి.

మంత్రులు, ప్రముఖుల శుభాకాంక్షలు...

జిల్లా ప్రజలకు మంత్రులు, ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జిల్లా మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి, మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టరు వీరపాండియాన్, సంయక్త కలెక్టరు టికె.రమామణి, అదనపు సంయుక్త కలెక్టరు ఖాజామొహిద్దీన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలోనున్నారు. కొత్త సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రశాంత జీవనం సాగించాలని వారు ఆకాంక్షించారు.

ఇబ్బందుల్లో ప్రయాణికులు

ప్రజాశక్తి- రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలో రోడ్డుపై సంచరిస్తున్న పశువుల సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. అనేక పశువులు పట్టణంలోని పలు రోడ్లు, వీధుల్లో యధేచ్ఛగా తిరుగుతూ వాహనాలు, ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. పురపాలక సంఘం వారు ఈ పశువుల గురించి ఇది వరకు మైక్‌లో ప్రకటన కూడా చేశారు. రోడ్డుపై విచ్చలవిడిగా పశువులను వదిలితే వాటిని స్వాధీనం చేసుకుని, వాటి యజమాని నుంచి జరిమానా వసూలు చేస్తామని మున్సిపల్ అధికారులు పట్టణంలో మైక్ ద్వారా ప్రకటన చేశారు. అయినప్పటికీ రోడ్డుపై పశువులు తిరగడం ఏమాత్రం తగ్గలేదు. అంతే కాక రోడ్డుపై పశువులు విశ్రాంతి తీసుకుంటూ వాహనాలు, ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రజలు రోడ్లపై వాహనాల్లో సంచరించాలంటే భయపడుతున్నారు. పురపాలక సంఘం పశువుల యజమానులకు ప్రకటనల ద్వారా హెచ్చరించకలు జారీ చేయడంతో అక్కడితో ఆగకుండా వాటి యజమానుల నుండి జరిమానా విధించడం, పశువులను రోడ్డుపై కాకుండా సురక్షిత ప్రదేశాల్లో తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదంలో అత్యవసరం

◆ మూలన పడ్డ 7 వాహనాలు
◆ వేతనాలు చెల్లింపుల్లో జాప్యం
◆ జిల్లాలో 108 నిర్వహణలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ప్రమాదంలో ఆపద్భాంధవుడిగా ఉన్న 108కి కష్టాలు వెంటాడుతున్నాయి. వాహనాలతో పాటు సిబ్బందికి వేతనాల వెతలు వెంటాడుతున్నాయి. పండుగల పూట పట్టెడన్నం తినలేని పరిస్థితి ఉందని కొందరు సిబ్బంది వాపోతున్నారు. రాష్ట్రంలో 108 నిర్వహణ జివికె సంస్థ గతంలో నిర్వహించేది. ఈ డిసెంబర్ నుంచి ఆ భాధ్యతలను బివిజి సంస్థ చేతిలోకి వెళ్లింది. అప్పటి నుంచి ఆ సంస్థ ఆధ్వర్యంలో 108 నిర్వహణ సాగుతున్నది. అక్టోబర్ నుంచి నవంబర్ వరకు జివికె సిబ్బందికి వేతనాలు ఇవ్వాల్సి ఉంది. డిసెంబర్ 13 నుంచి బివిజి సంస్థ నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. వేతనాలతో పాటుగా ఒటిలు, పిఎఫ్ ఇతరాత్ర లావాదేవీలు సిబ్బందికి చెల్లిటంలో జాప్యం జరుగుతున్నది. మరో వైపు నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో 7 వాహనాలు మూలనపడ్డాయి.



అత్యవసర సమయాలలో 108 సేవలను వినియోంచుకునేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కేంద్ర మంత్రి సురేష్ ప్రభు అధునాతన వాహనాన్ని జిల్లాకు తన నిధుల నుంచి కేటాయించారు. అయితే కాంట్రాక్టు సంస్థలు మాత్రం నిర్వహనను గాలికి వదిలివేసున్నాయి. దీంతో అత్యవసర చికిత్స సేవలు అందించే వాహనాలు ప్రమాదంలో పడుతున్నాయి. ప్రమాదాలకు గురి అయిన, గుండెపోటు, ఇతర అత్యవసర సమయాలలో ప్రాణాలను నిలపుటకు ఆధునిక టెక్నాలజి, మెరుగైన సౌకర్యాలతో 108 వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రమాద సమయంలో ఆసుపత్రి వరకు తీసుకువెళ్లేందుకు అడ్వాన్స్‌డ్ వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్ సదుపాయాలు కలిగిన వాహనాలను ప్రజలకు చేరువ చేసింది. సరైన సమయంలో ఈ సేవలు అందుబాటులో ఉంటే ప్రాణాలను నిలపేందుకు అవసరమైన వైద్యం చేయుటకు ప్రయోజనం ఉంటుంది. అయితే జిల్లాలో మొత్తం నలభై వాహనాలు ఉంటే అందులో 7 వాహనాలు నెలరోజులకు పైగా నిలిచిపోయాయి. ప్రభుత్వం సరైన దృష్టి సారించకపోవటంతో చాలా మటుకు వాహనాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 108 సేవలను నిర్లక్ష్యం చేసిందనే వదంతులు ఉన్నాయి. ముఖ్యంగా సిబ్బంది వేతనాల విషయంలో కాంట్రాక్టు సంస్థలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రస్తుతం 180 మంది వాహన పైలెట్లు, టెక్నీషియన్లు, హెల్పర్లు విధులు నిర్వర్తించుతున్నారు. జిల్లాలో ప్రతి రోజూ 108 వాహనాల ద్వారా దాదాపుగా 180 నుంచి 200 మందిని వివిధ ప్రమాదాలలో గాయపడిన వారిని, అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రులకు తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రామా కేర్ సెంటర్లను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతో వుంది. అయితే మిగిలిన వాహనాల స్థానంలో కొత్త వాహనాలు మంజూరు చేసి మరిన్ని వాహనాలలో అధునిక అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకువస్తే కరువు జిల్లా ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బ్లాక్ బెల్టు సాధించిన ధర్మవరం విద్యార్థులు

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

విశాఖపట్నంలో ఈనెల 23, 24వ తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ధర్మవరం మల్టీస్టార్ ఆల్‌ఇండియా బుడోకాన్ అకాడమీ విద్యార్థులు తాతయ్య, గీతావాణిలు ప్రతిభ కనబరచి బ్లాక్ బెల్టు సాధించినట్లు కరాటే మాస్టర్ ఇనాయత్ బాషా తెలిపారు. బ్లాక్ బెల్టు సాధించిన విద్యార్థులు సినీ హీరో, బుడోకాన్ అకాడమీ ఛైర్మన్ సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్టును అందుకున్నారు. ఈసందర్భంగా కరాటే మాస్టర్ ఇనాయత్ బాషా మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. అనంతరం కరాటే మాస్టర్‌తో పాటు, తల్లితండ్రులు విద్యార్థులను అభినందించారు.

2 నుంచి శివమాల దీక్షలు

ప్రజాశక్తి- బెళుగుప్ప

జనవరి 2వ తేదీ నుంచి మండల కేంద్రంలోని శ్రీరామేశ్వర ఆలయం, మంజునాథస్వామి ఆలయాలలో శిక్షదీక్ష మాలలు సన్నిధానంలో నిర్వహిస్తున్నట్లు ఆయా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే 2018 సంవత్సరం నుండిలో శివమాల దారణ చేస్తున్నట్లు వారు తెలిపారు. జనవరి 2వ తేదీ నుంచి శివరాత్రి పర్వదినం వరకు ఈ దీక్షల నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే శివదీక్ష పొందిన భక్తులకు 41 రోజుల పాటు దీక్షల్లో ఉన్న శివమాలాదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా శివదీక్షలు అభివృద్ధి కావాలనే దృఢసంకల్పంతో చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు తదితరులు పేర్కొన్నారు.

'బళ్ళారి రాఘవ' ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



ఫొటోలను ప్రదర్శిస్తున్న నాయకులు

కళా ప్రపూర్ణ బళ్ళారి రాఘవ జీవిత విశేషాలను తెలియజేస్తూ రూపొందించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆదివారం స్థానిక లలిత కళాపరిషత్‌లో లలిత కళాపరిషత్ కార్యదర్శి నారాయణస్వామి ఆవిష్కరించారు. బళ్ళారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి ఉత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు గోవిందరాజులు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజానాట్య మండలి బళ్ళారి రాఘవ చాలా అరుదైన చిత్రాలను సేకరించి ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ప్రస్తుత సమాజానికి బళ్ళారి రాఘవ కళా సేవలు తెలియజేసేందుకు నిర్వహిస్తున్న బళ్ళారి రాఘవ సాంస్కృతిక ఉత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రముఖ రచయిత డాక్టర్ రమేష్ నారాయణ, ఆకాశ వాణి ప్రొగ్రాం డైరెక్టర్ శ్యామ్‌సుందర్ శాస్త్రీ, రచయితలు జెన్నె ఆనంద్, జూటూరి షరీఫ్, అస్లాం బాషా, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాషా, యాదగిరి, ఉపాధ్యక్షులు వీరబాబు, ఎల్‌కెపి. రాము, జానపద వృత్తి కళాకారుల సంఘం నాయకులు సుబ్బారెడ్డి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఎం నగర కార్యదర్శి నాగేంద్రకుమార్, బాలరంగయ్య తదితరులు హాజరయ్యారు.

సమస్యల వలయం ' విద్యాలయం'

◆ అరకొరగా తరగతి గదులు ◆ ఉన్న గదులకు బీటలే ◆ పట్టించుకునేవారెరీ...?

ప్రజాశక్తి - కుందుర్పి

ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమైంది... కాని కొన్ని పాఠశాలల్లో మాత్రం సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి... పాఠశాలల్లోని భవనాలు, తరగతి గదులు, ఇతరాత్ర గదులు బీటలు బారి శిథిలావస్థకు చేరుకున్నాయి.. ఇలాంటి గదుల్లోనే విద్యార్థులు చదువుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మంచి పాఠ్యాంశాలు బోధించేవిధంగా చూస్తున్నామంటూ ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలు మాత్రమే... కాగా చదువుల మాట అటుంచితే... ఉన్న తరగతి గదులు ఉన్నా అవి బీటలు వారాయి. దీంతో భయాందోళన మధ్య విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కుందుర్పి మండలం ఎనుములదొడ్డి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల. ఈ పాఠశాలలో 15 మంది ఉపాధ్యాయులు, 210 మంది విద్యార్థులు, 8వ తరగతి గదులు ఉన్నాయి. అన్ని తరగతులకు గదుల కొరత పట్టిపీడిస్తోంది. తరగతి గదులు లేకపోవడంతో కొన్ని తరగతులను ఆరుబయటే చెట్ల కింద సుమారు రెండు మూడు తరగతులు నిర్వహించాల్సి వస్తోందని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనాలు నేడు బీటలు బారాయి. ఇలాంటి తరగతి గదుల్లో కూర్చోవాలన్నా విద్యార్థులు, చదువులు చెప్పాలన్నా ఉపాధ్యాయులు భయంభయంతో కాలం వెల్లదీయాల్సిన దుస్థితి నెలకొంది. మండల వ్యాప్తంగా పది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఎనుములదొడ్డి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోనే విద్యార్థులు అధికంగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలకు దాదాపు ఆ గ్రామానికి చెందిన కొంత మంది దాతలు ఐదెకరాలకు పైగా స్థలాన్ని ఇచ్చారు. అయితే ఇందుకు ప్రహరీగోడ లేక పోవడంతో పశువులు, గొర్రెలు, మేకలు, పందులు పాఠశాల సమయంలో స్వైర్యవిహారం చేస్తున్నాయి. రాత్రివేళల్లోను, సెలవు దినాల్లో ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొన్ని సార్లు పాఠశాలలో దొంగతనాలు జరిగి విలువైన వాటిని దోచుకెళ్లిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దొంగతనాలపై గ్రామ సర్పంచుతో పాటు ప్రజలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. విద్యార్థులు అధికంగా చదువుకుంటున్న ఈ పాఠశాలలోనే సమస్యలు తిష్ట వేశాయి. కాగా కంబదూరు మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో గది పైకప్పుల పెచ్చులూడి విద్యార్థులు గాయపడిన సంఘటనలు ఉన్నాయి. ఎనుములదొడ్డి పాఠశాలలో కూడా ఇలాంటి ఘటన చోటుచేసుకుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాయకులు, గ్రామ సర్పంచు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యాభివృద్ధికి దోహదపడాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

గురువుల అక్షరబోధనే బంగారు భవిష్యత్తు

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వక్తలు



గురువులను సన్మానిస్తున్న పూర్వపు విద్యార్థులు

ప్రజాశక్తి- బెళుగుప్ప

ఏ ఉద్యోగిలో లేని అక్షర బోధన కేవలం విద్యలోనే ఉందనేందుకు ఉపాధ్యాయులే కీలకమని, ఉపాధ్యాయుల అక్షర భోదనే ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అని పలువురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆదివారం 1999-2000 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వపు విద్యార్థుల సమ్మేళన, ఆత్మీయత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటేశులు, నరసింహులు, దస్తగిరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరి విజ్ఞానం, పట్టుదలలో ఉంటుందని, కాని అక్షర జ్ఞానం నేర్పేది మాత్రం కేవలం ఉపాధ్యాయులలోనే ఉంటేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే బాష, నడవడికను నేర్పి తలిదండ్రులైతే, ఐదేళ్ల తరువాత అక్షరజ్ఞానం నేర్పి వారికి బంగారు భవిష్యత్తు ఇచ్చేది మాత్రం ఉపాధ్యాయుడేనన్నాడు. తల్లిదండ్రులు నేర్పిన నడవడిక, ఉపాధ్యాయులు నేర్పిన అక్షర జ్ఞానమే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. అప్పట్లో తమ వద్ద పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు నేడు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించారంటే తమకు ఎంతో సంతోషంగా ఉందని పూర్వపు ఉపాధ్యాయులు వారి ఆనందభాష్పాలను వ్యక్తం చేశారు. పూర్వపు విద్యార్థులు వారి పూర్వపు గురువులను ఘనంగా సత్కరించి వారి గురుభక్తిని చాటుకున్నారు. పూర్వపు విద్యార్థులకు ఎన్నో ఏళ్ల తరువాత ఇలా కలవడంతో ఒకరికొకరు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారి సంతోషాలు పంచుకోవడం పాఠశాల ప్రాంగణం ఒక పండుగ వాతావరణంగా నెలకొంది. అనంతపురం పూర్వపు ప్రధానోపాధ్యాయుడు చిదానంతప్ప, పూర్వపు ఉపాధ్యాయులు వెంకటరమణ, కోటీశ్వరయ్య, వెంకటరామయ్య, శాంతారాం, నాగభూషణం తదితర ఉపాధ్యాయులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



నాయకులకు కేక్ తినిపిస్తున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

ప్రజాశక్తి- రాయదుర్గం

రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు,గ్రామీణ గృహ నిర్మాణశాఖా మంత్రి కాలవ శ్రీనివాసులు నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. టీడీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులకు, అధికారులకు కూడా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సీ, ఎస్టీ యాక్టు నమోదు

ప్రజాశక్తి- కుందుర్పి

అనంతపురం డీఎస్పీ మహబూబ్‌బాషా శనివారం రాత్రి మండల పరిధిలోని ఎన్.వెంకటంపల్లి గ్రామంలో మాదిగ రామాంజనేయులు ఫిర్యాదుమేరకు వరలక్ష్మి కుటుంబీకులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సీ, ఎస్టీ సెల్ అనంతపురం డీఎస్పీ మహబూబ్‌బాషా విచారణ ప్రారంభించారు. దర్యాప్తు మేరకు వరలక్ష్మి కుటుంబీకులు రామాంజనేయులు దాడి కేసులో కులం పేరుతో దూషించం పట్ల సాక్ష్యాలు నిరూపించుకోవడంతో వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశామనిఎస్ఐ శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ సెల్ ఎస్ఐ రఫీక్‌లు తెలిపారు.

ఎ-1 సూపర్ మార్కెట్ ముగ్గుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న అధికారులు

ప్రజాశక్తి- కణేకల్లు

కణేకల్లు పట్టణానికి చెందిన ఎ-1 సూపర్ మార్కెట్ నిర్వహకులు ఖయాం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బిస్మిల్లా ఫంక్షన్‌హాల్ వద్ద పెద్దఎత్తున ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీదారుల పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంపిటిసి షేక్ ఫక్రుద్దీన్‌సాబ్, ఎంపిడిఒ రెహనాబేగం, సర్పంచు కౌసల్యలు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొని జడ్జిలుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీదారులను ఎంపిక చేశారు. ఎ-1 సూపర్ మార్కెట్ యజమాని ఖయాం, విప్రో, సంతూర్ ప్రతినిధులు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభం, సంక్రాంతి నిర్వహించిన సందర్భంగా ఆసక్తిగా పోటీదారులు పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో గుర్తింపు పొందడం సాధ్యమన్నారు. ఇలాగే మున్ముందు ఎదుగుతూ ఒదగాలని వారు ఆకాంక్షించారు. తొలి బహుమతిగా భారతి రూ.5వేల పైబడి బహుమతిని అందుకోగా, ద్వితీయ బహుమతి రూ.2,300 నాగరత్న, తృతీయ బహుమతి మాధవిలతో పాటు మరో ఐదు మంది విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతూర్ విప్రో సంస్థకు చెందిన ఎస్ఓలు మహేష్, గోవర్ధన్, కిరాణా వ్యాపారి యువరాజు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 70 మందికి పైబడి పోటీ దారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాయదుర్గం :రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త కాపు రామచంద్రారెడ్డి ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మంచి రోజులు రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

వేగంగా మరుగుదొడ్ల నిర్మాణాలు

ప్రజాశక్తి- ఉరవకొండ రూరల్

మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఆశించిన స్థాయిలో జరగలేదని, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి వేగవంతమైన చర్యలు చేపట్టేలా కృషి చేయాలని ఎంపిడిఒ శివకుమార్, తహశీల్దార్ అనిల్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 26వ తేదీలోపు నిర్మాణాలు పూర్తి కావాలని, కాని మండలంలో ప్రతి గ్రామంలోను నిర్మాణాల ప్రగతి కనిపించడం లేదన్నారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ఎంపిడిఒ, తహశీల్దార్‌లు మండల స్థాయి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రమామణి మార్చి 31వ తేదీలోపు బహి రంగ మలమూత్ర విసర్జనలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మహిళాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- రాయదుర్గం

మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో సమానంగా ఎదిగేందుకు మహిళా సాధికారికత కోసం కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం సొకుశవాళి సమాజ సత్రంలో ఆంధ్రప్రదేశ్ సొకులశాలి మహిళా మండలి విస్తృత స్థాయి సదస్సు సొకుశశాలి సమాజ అధ్యక్షులు కాట్లెనగేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా చేనేత సామాజిక వర్గాలు, మహిళలు దీర్ఘకాలంగా అణచి వేతకు గురవుతున్నట్లు చెప్పారు. మహిళా సాధికారిత సాధనకై బాల్య వివాహాలు, వితంతువులను సమాజానికి దూరంగా ఉంచడం మొదలైనవి అవరోధంగా ఉన్నాయన్నారు. చట్ట ప్రకారం మహిళలకు ఉద్దేశించబడిన చట్టాలు అనేకం ఉన్నా అవి సక్రమంగా అమలు కావడం లేదన్నారు. మహిళలు ఉన్న వనరులు ఉపయోగించి ఆర్థిక పరిపుష్టి చెందాలని, అభివృద్ధి వైపు పయనించాలని కోరారు. మహరాష్ట్ర నుంచి ఛత్రపతి శివాజీ అనుచరులు, వారసులు ఈ ప్రాంతంలో వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్నట్లు చెప్పారు. వారి వారసులే సొకుశశాలి సామాజిక వర్గానికి చెందిన వారన్నారు. సదస్సులో పాల్గొన్న ఎమ్మిగనూరు మహిళా మండలి ప్రతినిధి 'సగం మనం' అనే కవితను సదస్సులో చదివి వినిపించారు. నూతనంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ సొకుశశాలి కార్యవర్గ సభ్యులచే అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు. బాలికలచే మహిశాస్రమర్ధని తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికి తెలియజేశారు. ఈసదస్సులో పాల్గొన్న అతిథులకు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొకులశాలి సమాజం రాష్ట్ర ఉపాధ్యక్షులు మలేకార్ శ్రీనివాసులు, సుశీలాబాయి, కార్యదర్శి సఫారే రామకృష్ణ, మాజీ కార్యదర్శి రామలింగేశ్వర్, సంయుక్త కార్యదర్శి గీతాంజలి, మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు లోకేశ్వరిబాయి, ప్రధాన కార్యదర్శి సునంద, ఉపాధ్యక్షులుసుశీల బాయి, చంద్రకళ, శశికళ, సంయుక్త కార్యదర్శి యూన్సిలక్ష్మి, రమాదేవి, పద్మాబాయి, కోశాధికారి సీమ, రాయదుర్గం సొకులశాలి సమాజ అధ్యక్షులు సుందరరావుతో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, అనంతపురం, యాడికి, ధర్మవరం, తాడిపత్రి, మొలకాల్మూరు తదితర ప్రాంతాలకు చెందిన మహిళా మండలి సభ్యులు, రాయదుర్గంలోని రాజరాజేశ్వరి కార్యవర్గ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి- మా ఊరు

ప్రజాశక్తి- ఉరవకొండ రూరల్

మండలంలోని గ్రామాలలో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమాలు జరుగుతాయని ఎంపిడిఒ శివకుమార్ తెలిపారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 2వ తేదీ వెలుగొండ, బూదగవి, 3వ మెరమెట్ల, రాయంపల్లి, 4వ రాకెట్ల, మోపిడి, 5వ కౌకుంట్ల, 6వ చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, 7వ ఆమిద్యాల, వ్యాసాపురం, 8వ షేక్షానపల్లి, లత్తవరం, 9వ రేణుమాకులపల్లి, నింబగల్లు, 10వ ఇంద్రావతి, 11వ ఉరవకొండలలో కార్యక్రమాలు జరుగునున్నట్లు వారు తెలిపారు.

కుందుర్పిలో..

కుందుర్పి మండలంలో జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ఆరాధ్య పేర్కొన్నారు. ప్రజా సమస్యలపైన అన్ని విధాల ప్రజలకు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి ఒక్క అధికారి తప్పనిసరిగా హాజరవుతారని, ఏ సమస్యలు ఉన్నా జన్మభూమి కార్యక్రమం దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తారన్నారు.

బ్రహ్మసముద్రంలో...

జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు జరుగు జన్మభూమి కార్యక్రమాలను సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు విజయవంతం చేయాలని తహశీల్దార్ వెంకటేశ్వు, ఎంపిడిఒ వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతున్న ఎన్ని అవరోధాలు ఎదురొచ్చిన ముందున్న ఏకైక సవాల్ జన్మభూమి-మాఊరు కార్యక్రమం అనంతరం తేదీల వారిగా కార్యక్రమాలు నిర్వహించే గ్రామాల వివరాలను తెలియజేశారు. జనవరి 2వ తేదీన తీటకల్లు, రాయలప్పదొడ్డి, 3వ కన్నేపల్లి, బొమ్మగానిపల్లి, 4వ ముప్పులకుంట, పిల్లలపల్లి, 5వ నాగిరెడ్డిపల్లి, భైరసముద్రం, 6వ పాలవెంకటాపురం, సంతేకొండాపురం, 7వ ఎరడికెర,పడమటి కోడిపల్లి, 8వ భైరవానితిప్ప, గుండిగానిపల్లి, 9వ వేపులపర్తి, బ్రహ్మసముద్రంలలో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమస్యలను కార్యక్రమం దృష్టికి తీసుకు రావాలన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి- రాయదుర్గం

రాయదుర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. గొల్ల నరసప్ప కుమారుడు గొల్ల నాగరాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.61 వేలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సాయం చెక్కును కాలవ భరత్ లబ్ధిదారునికి అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సిఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు పసుపులేటి నాగరాజు కూడా పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై పోలీసుల విస్తృత దాడులు

ప్రజాశక్తి- కుందుర్పి

డిసెంబరు 31వ తేదీ ఆఖరు, 2018 నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి మద్యం విక్రయాలు లేకుండా చూడాలనే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుందుర్పి ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో భాగంగా మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ నుంచి 21 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు. ఈ ఏడాది చివరి రోజు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
సోమవారం 1
జనవరి 2018



కొత్త... జోష్



ఆశలు మోసులెత్తాయి.. ఆకాంక్షలు ఊసులాడాయి. లక్ష్యాలు.. వ్యాపకాలు దారి మార్చుకున్నాయి. సాధ్యాసాధ్యాలను పక్కన పెడితే మనసు కొత్త ఉత్సాహంతో సందడి చేసింది. కొత్త కాంతులు.. కోటి ఆశలో జిల్లాకు నూతన సంవత్సర జోష్ సంతరించుకుంది. గతం గతహా అనేసి మరో ప్రపంచం వైపు ప్రయాణం ప్రారంభం అయ్యింది. 2017కు వీడ్కోలు పలికి, 2018కు స్వాగతం పలుకుతూ యువత పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. రోడ్లపై కేరింతలతో యువత హంగామా సృష్టించారు. జనాల సందడితో వ్యాపార కేంద్రాలు కళకళలాడాయి. ఎప్పటిలాగే వ్యాపారులు రరకాల వస్తువులను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. నూతన సంవత్సరం మొదటి రోజున ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపేందుకు అవసరమయ్యే పూల బొకేలు, చాకెట్లు, స్వీట్లు, కేకులను కొత్త కొత్తగా తయారు చేసి అందుబాటులో ఉంచారు. ఆదివారం మధ్యాహ్నం నుంచే వ్యాపారాలు జోరందుకున్నాయి. అర్ధరాత్రి సమయం వరకు కేకుల వ్యాపారాలు జరిగాయి. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా కొత్త సంవత్సరం సందడిలో అందరూ భాగస్వాములు అయ్యారు.

ప్రజాశక్తి-అనంతపురం సిటీ, కలెక్టరేట్

- జిల్లాలో వేడుకగా నూతన సంవత్సర సంబరాలు
- రోడ్లపై యువత కేరింత
- నూతన కళను సంతరించుకున్న మార్కెట్లు
- ప్రత్యేక ఆకర్షణలో బహుమతులు
- ఆకట్టుకుంటున్న పూల బొకేలు
- నోరూరించేలా స్వీట్ ప్యాక్‌లు

క్యాలెండర్‌లో ఒక మజలీ ముగిసింది. దాని స్థానంలో మరో మజిలీ వచ్చి చేరింది. ఆదివారం అర్ధరాత్రితో జిల్లా కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టింది. కొత్త సంవత్సరంలోకి అడుగిడే వేళ సరికొత్తగా వేడుకలను నిర్వహించుకున్నారు. నేడు కొత్త సంవత్సరం మొదటి రోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు కొత్తకొత్త వస్తువులను సిద్ధం చేసుకున్నారు. సహచరులు, స్నేహితులు, అధికారులు, నాయకులకు అందించేందుకు డైరీలు, స్వీట్ బాక్సులు, పూల బొకేలు, డ్రై ఫ్రూట్స్ బాక్స్‌లు, గిఫ్ట్‌ప్యాక్‌లను వ్యాపారులు సిద్ధం చేశారు. రెండు రోజుల ముందు నుంచే బేకరీల్లో కేకులు కేక పుట్టించాయి. సోమవారం మధ్యాహ్నం వరకు వీటి వ్యాపారం సాగనుండడంతో అందుకు తగ్గట్టుగా వ్యాపారులు వాటిని తయారు చేసుకుని సిద్ధంగా ఉంచుకున్నారు. నూతన సంవత్సరంలోకి అడుగిడిన వేళ శుభాకాంక్షలు తెలిపేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న వాటికి గురించి ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

తీపి గురుతు...



నూతన సంవత్సరంలో ప్రవేశం ఓ తీపిగురుతు. ఆశలు, ఆకాంక్షలు, లక్ష్యాలతో సరికొత్త జీవితాన్ని ఊహించుకుంటూ ముందుకు అడుగువేస్తాం. ఈ తొలి అడుగును తీపితో పంచుకోవడం సంప్రదాయం. అటువంటి రకరకాల స్వీట్స్ ప్రత్యేక ప్యాక్‌ల్లో సిద్ధమయ్యాయి. కొన్ని రకాల బాక్స్‌ల్లో స్వీట్స్‌ను ప్రత్యేకంగా ప్యాక్‌చేసి ఆకర్షణీయమైన రూపాల్లో అమ్మకానికి ఉంచుతున్నారు. కలకంద, గులాబ్‌జామ్, రసగుల్ల, కాజుబర్స్ వంటివి ఎక్కువ మంది కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. పలు రకాల స్వీట్స్ కేజీ రూ.200 నుంచి రూ.1200 ధరల్లో మార్కెట్‌లో లభిస్తున్నాయి. ప్రత్యేకంగా డిజైన్ చేసిన స్వీట్ ప్యాక్‌లు రూ.200 నుంచి లభిస్తున్నాయి.

చాక్ .... లెట్స్ ఫీల్

న్యూ ఇయర్‌లో చాకెలెట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా చాక్లెట్లు పంపిణీ చేస్తారు. ప్రధానంగా యువత శుభాకాంక్షల సాధనం చాక్లెట్, ప్రస్తుతం రకరకాల చాకెట్లు మార్కెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. చాక్లెట్‌తో తయారు చేసిన బొకేలు, కిస్సిస్, మిల్కీ, చాక్లెట్స్, షల్లెట్స్, హమ్‌లెట్, ఫెర్రోరో రోచర్స్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల చాక్లెట్లను న్యూ ఇయర్ షేప్‌లో రూపొందించి మరీ విక్రయిస్తున్నారు. చాక్లెట్‌పైనే న్యూ ఇయర్ అన్న అక్షరాలు ఉండడంతో పాటు తమకు ఇష్టమైన వారి పేర్లను కూడా వాటిపై డిజైన్ చేసి అందించేందుకు వ్యాపారులు సిద్ధంగా ఉన్నారు. వీటితో పాటు రెగ్యులర్‌గా విక్రయించే క్యాడ్‌బరీ, డెయిరీ మిల్క్ చాక్లెట్‌లు ఎలాగూ అందుబాటులో ఉన్నాయి. రూ. 10 నుంచి రూ. 500 ధర మధ్య ఇవి మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి.




అనంతపురంలో బెంగుళూరు బేకరీ వద్ద జనాల సందడి

కేక పుట్టించిన కేకులు



కొత్త సంవత్సరంలో కేకుల హడావుడి అంతా ఇంత కాదు. శనివారం మధ్యాహ్నం నుంచి వీటి కొనుగోళ్లు జరుగుతూనే ఉన్నాయి. సోమవారం ఉదయం కార్యాలయాలు, ఆయా సంస్థల్లో పనిచేసే వారు కేకులను కొనుగోలు చేస్తున్నారు. న్యూ ఫ్రూట్ ఫేస్టీ, నట్ ఫేస్టీ, చాక్లెట్ షిప్స్, చాకో డిలైట్, నోకట్ ఫేస్టీ, బటర్‌స్కాష్, ఫేస్టీ, ఫ్రెష్ స్ట్రాబెర్రి లిబీ ఫ్రూట్ వంటి 30 నుంచి 40 రకాలు కేకులు అందుబాటులో ఉన్నాయి.

గ్రీ... ట్రింగ్... ట్రింగ్స్



నూతన సంవత్సరంలో ఒకప్పుడు గ్రీటింగ్ కార్డు హడావుడి ఎక్కువగా ఉండేది. రకరకాల విషెస్ బోర్డులు, కొటేషనుల, బొమ్మలు, డిజైన్లతో గ్రీటింగ్‌లు అందుబాటులో ఉండేవి. వందల రూపాయల ఖరీదు చేసే గ్రీటింగ్‌లు అమ్మే వారంటే వీటి ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు. కొందరికి కొత్త సంవత్సరం ప్రవేశానికి ముందే పోస్టులో గ్రీటింగ్ ఇంటికి చేరేది. సామాజిక మాధ్యమాల విస్తృతి పెరగడం, స్మార్ట్ ఫోన్‌లు అందుబాటులోకి వచ్చాక గ్రీటింగ్స్ ప్రబావం గణనీయంగా తగ్గిపోయింది. అయినప్పటికీ పూర్తిగా అంతరించిపోలేదు. ఇప్పటికీ పాఠశాల. కళాశాల విద్యార్థులు, కొందరు ప్రత్యేక తరహా వ్యక్తులు వీటిని కోనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ఎక్కువ డిమాండ్ విద్యార్థుల నుంచే ఉంటోంది. మార్కెట్‌లో మ్యూజికల కార్ట్స్, పాప్‌కార్డ్స్, లవ్ స్పెషల్ గ్రీటింగ్స్, బాస్ స్పెషల్ గ్రీటింగ్స్, బ్లాంక్ కార్డులు వంటివి అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు పలు రకాల కొటేషన్‌లు, సంఘటనలు, బొమ్మలు, డిజైన్‌లతో కూడిన గ్రీటింగ్ కార్డులు లభిస్తున్నాయి. యువతను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా ఫ్లవర్స్, చాక్లెట్స్‌తో డిజైన్ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ ఎక్కవగా విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

భలే.... భలే బహుమతులు



కొత్త ఏడాదిని పురష్కరించుకుని అందించే పలురకాల గిఫ్టలు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా తమకు ఇష్టమైన వారి కోసం అందించే గిఫ్ట్ వారి ఉన్నతికి ఉపయోగపడాలన్న ఉద్దేశంతో సమయాన్ని తెలియజేసే విభిన్నమైన వాల్‌క్లాక్‌లు ఉన్నాయి. ఇంటిని డెకరేట్ చేసుకునే కృత్రిమ పూలు, విభిన్నమైన డిజైన్లతో కొత్త ఏడాడి శుభాకాంక్షలు తెలియజేసే ఫొటో ఫ్రేమ్‌లు, ల్యాంప్స్ టేబుల్ క్లాక్స్, లాఫింగ్ బుద్ధ, గణేష్, విగ్రహాలు, మ్యూజిక్ ఫౌంటేన్లు, గాజు పరికరాలు మార్కెట్‌లో అందుబాటులో ఉంచారు. గిఫ్ట్ ఐటెమ్ ఫౌంటేన్లు, గాజు పరికరాలు మార్కెట్‌లో అందుబాటులో ఉంచారు. గిఫ్ట్ ఐటెమ్ స్థాయి, డిజైన్, మోడల్‌ను బట్టి రూ. వంద నుంచి రూ. 3 వేల వరకు ధర పలుకుతోంది. వీటితో పాటు వినియోగదారుడి డిమాండ్ మేరకు కూడా ప్రత్యేకంగా డిజైన్ చేసిన గిఫ్ట్ ఆర్టికల్స్‌ను వ్యాపారులు అందజేస్తున్నారు.

ఆకట్టుకునే కేకులు సిద్ధం

నూతన సంవత్సరం కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన కేకులను విక్రయిస్తున్నాం. కొద్ది రోజుల నుంచి రోజుకి 20 నుంచి 30 కేజీలు అమ్ముడవుతున్నాయి. 31వ తేదీ రాత్రి విక్రయాలు బాగా జరిగాయి. జనవరి 1వ తేది రాత్రి వరకు వీటి విక్రయాలు ఉంటాయి. ఇప్పుడిప్పుడే ఆర్డర్లు కూడా వస్తున్నాయి. ఈ ఏడాది యూత్ సెలబ్రేట్ చేసుకునే పార్టీల పైనే ప్రత్యేకంగా దృష్టి సారించి కేకులు తయారు చేస్తున్నాం. ప్రజల అభిరుచుల మేరకు కేకులను తయారు చేస్తున్నాం. ప్రతి ఏడాది వినూత్నతంగా కొత్త, కొత్త రకాల కేకులను తయారీ చేస్తూ తాము ప్రత్యేకతను చాటు చేసుకుంటున్నాం.

భవాని రవి కుమార్
షిరిడి సాయి స్విట్స్ దుకాణం యజమాని
అనంతపురం.



బొకేలు కొనుగోలు చేస్తున్న మహిళలు

బొకే.... శుభాకాంక్షలకు ఓకే...

సందర్భం ఏదైనా శుభాకాంక్షలు తెలియజేసేందుకు పూలబొకే మంచి సధానకర్త. ఇక కొత్త సంవత్సరంలో దీని ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. విభిన్నమైన మోడల్స్ డెకరేషన్‌లతో మార్కెట్‌లో బొకేలు ఇప్పటికే ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేకంగా బెంగళూరు, హైదరబాద్ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన పూలతో బొకేలను తయారు చేసి విక్రయిస్తున్నారు. వీటితో పాటు లోకల్‌గా దొరికే పలు రకాల పూలను కూడా బొకే తయారీకి వినియోగిస్తున్నారు. గులాబీలు, బెర్బర్, బ్లూదిజ్, రిలియమ్స్ వంటి ప్రత్యేక పూలతో బొకేలను తయారు చేస్తున్నారు. ఆయా పూలతో హ్యాండ్ బాస్కెట్, షిప్‌బాస్కెట్, రౌండ్ బాస్కెట్, హాట్‌సేఫ్ బాస్కెట్, వెడ్డింగ్ టైప్ బాస్కెట్, నెమలి రూపంలో డిజైన్ చేసిన బాస్కెట్, స్టెప్ బాస్కెట్ రూపంలో పూలతో డిజైన్ చేసి విక్రయిస్తున్నారు. ఫ్లవర్ బాస్కెట్ రకం బట్టి రూ. 100 నుంచి రూ.వెయ్యి వరకు ధర పలుకుతున్నాయి. అంతకంటే కాకుంటే ఎక్కువ ధర బొకేలు కావాల్సిన వారు వారం రోజుల ముందుగానే ఆర్డర్ పైనే తయారు చేసుకుని తెప్పించుకున్నారు.

ఫ్రూట్స్.... డ్రై ఫ్రూట్స్

కొత్త సంవత్సరం సందర్భంగా అత్యధికంగా అమ్ముడుపోయే వాటిలో ఫ్రూట్స్ డ్రైఫ్రూట్స్ ఒకటి. నాయకులు, అధికారులకు అందించేందుకు కొందరు బుట్టల్లో ఫ్రూట్స్ కొనుగోలు చేస్తుంటారు. మరికొందరు కేజీల్లో కొంటారు. ప్రధానంగా యాపిల్, బత్తాయి, దానిమ్మ, జామ వంటివి ఎక్కువగా అమ్ముడుపోతుంటాయి. కొత్త సంవత్సరం కోసం పలురకాల ఫ్రూట్స్‌ను వ్యాపారులు బాస్కెట్‌ల్లో నాలుగు, ఆరు, పది, పన్నెండు పండ్లతో నింపి ప్రత్యేకంగా ఆకట్టుకునే ప్యాక్‌లు ఉంచారు. ఈ బాస్కెట్‌లను రూ.200 నుంచి అమ్ముతున్నారు. ఆర్డర్‌ను బట్టి పండ్ల సంఖ్యను పెంచి కూడా బాస్కెట్‌లు రూపొందిస్తున్నారు. ఫ్రూట్స్‌తో పాటు డ్రై ఫ్రూట్స్‌ను వ్యాపారులు భారీగా విక్రయిస్తున్నారు. ప్రత్యేకంగా డ్రైఫ్రూట్స్ తయారు చేసిన గిఫ్ట్ బాక్స్‌లను న్యూఇయర్ స్పెషల్ గా విక్రయిస్తున్నారు. క్యాజూ, కిస్మిస్, బాదం, సాల్ట్‌పిస్తా, ఆఫ్రికాట్ వంటి వాటితో తయారు చేసిన డ్రై ఫ్రూట్స్ గిఫ్ట్ బాక్స్‌లు న్యూఇయర్ స్పెషల్‌గా విక్రయిస్తున్నారు.



నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి -ముదిగుబ్బ

మండల కేంద్రంలోని పివిఎస్ పాఠశాలలో 2018 నూతన సంవత్సరం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేస్తూ 2018 సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పివిఎస్ నాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మంత్రి సునీత శుభాకాంక్షలు

ప్రజాశక్తి -రామగిరి

ప్రజలకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం మంత్రి స్వగ్రామమైన వెంకటాపురంలో విలేకర్లతో మాట్లాడారు. 2018 కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సహ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పరిటాల అభిమానులకు, రైతులకు, కార్మికులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో బాగా వర్షాలు కురిసి, మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. తద్వారా రైతులు సుఖ సంతోషాలతో జీవించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటిలో నూతన సంవత్సరం వెలుగు నింపాలని ఆశిస్తున్నామన్నారు.

2 నుంచి జన్మభూమి

ప్రజాశక్తి -రాప్తాడు

మండల పరిధిలోని 16 పంచాయతీల్లో జనవరి 2వ తేదీ నుంచి జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జల్లా శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. 2 నుంచి 11వ తేదీ వరకు రెండు గ్రామాలు ఒక్కరోజు ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు పింఛన్లు, గృహాలు, మరుగుదొడ్లకు సంబంధించిన సమస్యలపై అర్జీలను అధికారులకు ఇవ్వొచ్చన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు.

బుక్కపట్నంలో..

ఈనెల 2 నుంచి జన్మభూమి మాఊరు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ విజయలక్ష్మి తెలిపారు. 2న కృష్ణాపురం, కొత్తకోట, 3న పాముదుర్తి, అగ్రహారం, 4న గూనిపల్లి, సిద్ధరామపురం, 5న మారాల, యాదాలంకపల్లి, 6న గసికవారిపల్లి, 7న నార్సింపల్లితాండా, 8న బుక్కపట్నం గ్రామాలలో జన్మభూమి మాఊరు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలియజేశారు.

హెల్మెట్ తప్పనిసరి : ఎస్ఐ

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, ఫోర్‌వీలర్ చోదకులు సీటు బెల్టును తప్పని సరిగా ధరించాలని ఎస్ఐ వెంకటేశ్ నాయక్ తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద ఆదివారం ఎస్ఐ వెంకటేశ్ నాయక్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను ఆదివారం చేపట్టారు. హెల్మెట్, రికార్డులు సరిగా లేని వారికి ట్యాబ్‌ద్వారా జరిమానాలు విధించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అప్పుడే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తప్పవన్నారు.



వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకటేశ్ నాయక్

రుణమాఫీ కాని రైతులకు మరో అవకాశం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

పిఎబిఆర్ కుడి కాలువ ద్వారా చెరువులకు నీటి విడుదల

కాలువ కింద 49 చెరువులను 50 శాతం నీటితో నింపుతాం

నియోజకవర్గానికి 2500 పింఛన్లు మంజూరు

ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గంలో రుణమాఫీ కాని రైతులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. 1,2వ తేదీల్లో అనంతపురంలోని మార్కెట్ యార్డులో రైతులు అధికారులను కలసి ఫిర్యాదులు అందజేయవచ్చని చెప్పారు. ఆదివారం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందన్నారు. అందరికీ రుణమాఫీ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే జన్మభూమి కార్యక్రమంలో అధికారుల ముందు సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఇప్పటికే ఇంటింటా టిడిపి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఇళ్ల పట్టాలు, పింఛన్లు, డ్రెయినేజీ, రోడ్లు, వీధిలైట్లు తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. జన్మభూమిలో మరో 2500 పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు. పిఎబిఆర్ కుడి కాలువకు నీరు విడుదల చేశామని, రెండు మూడు రోజుల్లో తాడిమర్రి మండలం అగ్రహారం చెరువుకు నీరు వస్తుందని చెప్పారు. ఈ కాలువ కింద 49 చెరువులకు 50 శాతం నీటితో నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ లడ్డుబాబు, పట్టణ అధ్యక్షులు చిప్పల మల్లికార్జున, ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి, ఉడుముల రాము, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ధర్మవరం నియోజక వర్గంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, చేనేతలకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆయన ఆకాంక్షించారు.



దాతను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో లయన్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఖాజా హుస్సేన్ జ్ఞాపకార్థం కుమారుడు ఫారుఖ్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పిట్టా వెంకటస్వామి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతో మంది నిరుపేదలు కంటి వైద్య పరీక్షల కోసం ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారి కోసం ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కంటి వైద్యులు 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 45 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అనంతరం దాత ఫారుఖ్‌ను ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మెటికల కుళ్లాయప్ప, బండి వేణుగోపాల్, మోహన్‌దాస్, గోసే రాధాక్రిష్ణ, గవ్వల రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం సంబరాలు జోరుగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం పట్టణంలో, మండల ప్రాంతాల్లో 2018 నూతన సంవత్సరం వేడుకలను సందడిగా యువత, ప్రజలు జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటగానే అన్ని ప్రధాన వీధుల్లో టపాసులు పేల్చారు. కేకులు కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు కేరింతలు కొడుతూ ద్విచక్రవామనాలపై తిరిగారు. వ్యాపార కేంద్రాల జనాల సందడితో కన్పించాయి. రంగరంగుల ముత్యాల ముగ్గుల పొడిలను కొనేందుకు మహిళలు ఆసక్తి చూపారు. కాగ పట్టణంలో నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ఆదివారం మధ్యాహ్నం నుంచే షాపుల వద్ద మద్యం బాబుల సందడి కన్పించింది. కొన్ని షాపులు ఆఫర్లపై మద్యాన్ని అందించారు.

యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి -రాప్తాడు

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో యుటిఎఫ్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్‌ను సీనియర్ ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ ఆదినారాయణ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిపడ్డ పిఆర్‌సిలను వెంటనే చెల్లించాలన్నారు. రెండు విడతల టిఎలను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో 1.84 లక్షల మందికి అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ హెల్త్ కార్డులు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉపయోగించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నూతన పిఆర్‌సి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు నబీరసూల్, అధ్యక్షులు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటనాయుడు, కోశాధికారి రాజకుళ్లాయప్ప, కార్యదర్శులు నాగభూషణ, శంకర్‌నారాయణలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడి హత్యకు కుట్ర

8 మంది నిందితుల అరెస్టు

6 వేట కొడవళ్లు, మూడు నాటుబాంబులు, 15 డిటోనేటర్లు, కారు స్వాధీనం

ప్రజాశక్తి -ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలోని బోయ వీధిలో నివసిస్తున్న వైఎస్సార్‌సిపి నాయకుడు వడ్డే శీన హత్యకు కుట్ర పన్నిన కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఇందుకు సంబంధించి 8 మంది నిందితులను అరెస్టు చేశారు. ఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం పట్టణ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌ఛార్జి డీఎస్పీ రామవర్మ సిఐ హరినాథ్‌తో కలిసి వెల్లడించారు. బోయ వీధిలో నివసిస్తున్న వైఎస్సార్‌సిపి నాయకుడు వడ్డే శీన, సమీప బంధువైన ఉపేంద్ర, చిన్నతాత చిన్నవెంకటేశ్‌కు చెందిన ఇంటిని వడ్డే శీన రూ.3 లక్షలకు రిజిస్టర్ ఆయకం పెట్టుకున్నాడు. ఈ ఇంటి విషయంలో ఉపేంద్ర, వడ్డే శీనల మధ్య గత కొన్నేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఎలాగైనా వడ్డే శీనను అడ్డు తొలగించాలని ఉపేంద్ర కుట్ర పన్నాడు. చిత్తూరు జిల్లా మదనపల్లెలో కుంచెపు ఉపేంద్ర వివాహం చేసుకున్నాడు అక్కడున్న స్నేహితులతో కలిసి శీనాను హత్య చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ నెల 23వ తేదీన ఐదు మంది స్నేహితులతో కలసి ధర్మవరానికి వచ్చాడు. వడ్డే శీన ఇంటిపై బాంబులతో దాడి చేశారు. ఈసమయంలో శీన సమీపంలో ఉన్న చిన్నరాజ ఇంటి ముందు మూడు బాంబులు పేలాయి. బాంబుల శబ్ధానికి జనం రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఉపేంద్రపై అనుమానం రాలేదని తెలుసుకుని మరోసారి వడ్డే శీన హత్యకు కుట్ర పన్నాడు. అప్పటికే ఘటనపై పోలీసులు పూర్తి సమాచారం సేకరించారు. ఆదివారం శారదానగర్‌లోని తిక్కస్వామి ఆలయం వద్ద మారణాయుధాలతో మహీంద్రా రెనాల్ట్ కారులో వస్తున్న ముఠాను అరెస్టు చేశారు. నిందితులు శాంతినగర్‌కు చెందిన కుంచెపు ఉపేంద్ర, చిత్తూరు జిల్లా మదనపల్లె మండలం కురవవంక గ్రామానికి చెందిన వినోద్ కుమార్, నీరుగంటివారిపల్లి గ్రామానికి చెందిన వినోద్, బురకాయల తోటకు చెందిన అనిల్, మదనపల్లె పట్టణానికి చెందిన ఈరప్పగారి గణేష్(గని), వెంకటబోయిన ఆనంద్‌కుమార్, గుర్రంకొండ మండలం సుంకరవాండ్లపల్లి గ్రామానికి చెందిన జరిపిటి శ్రీనివాసులు, డి.కొత్తకోట మండలం కుమ్మరపల్లి గ్రామానికి చెందిన గార్లదిన్నె రెడ్డప్పలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారం రోజుల్లో హత్య కేసును ఛేదించిన పట్టణ సిఐ హరినాథ్, ఎస్ఐ జయానాయక్, హెడ్‌కానిస్టేబుల్ డోనాసింగ్, మునేనాయక్, కానిస్టేబుళ్లు ప్రసాద్, తాహీర్, బాస్కర్‌నాయుడు, శ్రీరాములు, శ్రీనివాసులు, గోపాల్‌యాదవ్, నాగరాజు, నాగార్జున, హోంగార్డు నరసింహులను డీఎస్పీ అభినందించారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండుకు పంపుతున్నామని చెప్పారు.



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఇన్‌ఛార్జి డీఎస్పీ

‘జన్మభూమి’తో జనానికి మేలు జరిగేనా ..?

ప్రజాశక్తి-కదిరి రూరల్

రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు, అర్హులైనవారందరికి పథకాలు అందించే చర్యల్లో భాగంగా జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తోంది. అర్హులైన వారిని ఎంపిక చేసి, సంక్షేమపథకాలు అందించాలన్న ఉద్దేశ్యంతోనే జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టింది. జన్మభూమి కార్యక్రమంలో తమకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందుతాయని నిరుపేద లబ్ధిదారులుఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పటివరకు జరిగిన నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో లబ్ధిదారుల ఆశలు ఆడియాశలైయ్యాయి. ప్రస్తుతం ఐదోవిడత జన్మభూమిలో అయినా సంక్షేమపథకాలు అందుతాయని ఆశతో ప్రజలు ఎదురు



చూస్తున్నారు. అర్హులైన ప్రతి ఒకరికి పింఛన్ అందిస్తామని నిన్నటివరకు ప్రభుత్వం ఊదరకొట్టింది. తీరా సమయం దగ్గర పడే సమయానికి టిడిపి అనుయాయులకు మాత్రమే పింఛన్లు అందే విధంగా స్థానిక నాయకులు పావులు కదుపుతున్నారు. ఫలితంగా అర్హులైన లబ్ధిదారులకు వెన్నుపోటు పొడిచేందుకు రంగం సిద్ధమైంది. అధికారులు ఏరివేత ప్రక్రియలో నిమగ్నమయ్యాయి. పింఛన్లకోసం మండల వ్యాప్తంగా 450మంది దరఖాస్తు చేసుకున్నారు. రేషన్‌కార్డులకోసం 3,150 ఆర్జీలు అందినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. జిల్లాలో 9,816 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. వీరందరికి జన్మభూమి మాఊరు కార్యక్రమంలో కార్డులు అందిస్తామని చెబుతున్నారు. ఒక మండలానికి50నుంచి 70 దాకా మంజూరైయ్యే అవకాశముంది. పింఛన్లుకు 455 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇవి అర్హులకు అందుతాయో లేదో అని అనుమానం వ్యక్తం అవుతోంది. పండుటాకులు, పేదలు, జన్మభూమి కార్యక్రమంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే పాలకవర్గాల వారికే ఎక్కువగా కేటాయించారన్న విమర్శలు వినిస్తున్నాయి. దీంతో ఈసారికూడా అర్హులకు మొండి చెయ్యే చూపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ నాయకుల వర్గపోరుతో ఎవరికి సంక్షేమ పథకాలు అందుతాయోనని అర్హులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారపార్టీలోనే వివక్ష కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. జాతి ఒకటైనా, మతం వేరు అన్న చందంగా తమ పరిస్థితి మారిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి జన్మభూమి కార్యక్రమం సజావుగా నిర్వహించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ జన్మభూమి కార్యక్రమంలోనైనా అర్హులకు పథకాలు అందుతాయా లేదా అన్నది వేచి చూడాలి.

2నుంచి ‘జన్మభూమి - మాఊరు’

ప్రజాశక్తి విలేకరులు

గాండ్లపెంట: మండలంలో జనవరి 2నుంచి 11వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీరాములు తెలిపారు. 2న, జీన్లకుంట, గొడ్డివెలగలు, 3న తుమ్మలబైలు, వేపరాల, 4న కటారుపల్లి, 5న మద్దివారిగొంది, 6న మల్లమీదపల్లి, 7న చామాలగొంది, 8న తూపల్లి, 9న సోమయాజులపల్లి, 10న కురమామిడి, 11న కురమామిడి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

నల్లచెరువు: జనవరి 2వ తేదీనుంచి మండలంలో జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్పారు. 2న అల్లుగుండు, జొగన్నపేట, 3న ఎం.అగ్రహారం, పి.కొత్తపల్లి, 4న పంతులచెరువు, 5న తవళంమర్రి, 6న ఉబిచెర్ల, 7న మద్దిమడుగు, 8న కదిరి పూలకుంట, 9న తలమర్లవాండ్లపల్లి, 10న ఓరువాయి, 11న నల్లచెరువులో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపిడిఒ ముగ్బల్‌బాషా తెలిపారు.

తనకల్లు : జనవరి 2 వ తేదీ నుంచి మండలంలో నిర్వహించే జన్మభూమి మాఊరు గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపిడిఒ రమేష్‌బాబు కోరారు. ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2న డిసిపల్లి, కొక్కంటి, 3న టి.చదుం, బాలసముద్రం, 4న కోటపల్లి, మల్లిరెడ్డిపల్లి, 5న జిఎన్‌తండా, తవళం, 6న ముండ్లవారిపల్లి, డిటిపల్లి, 7న బొంతలపల్లి, చీకటిమానుపల్లి, 8న సిఆర్‌పల్లి, ఈతోడు, 9న కోర్తికోట, 10న రాచినేపల్లి, 11న తనకల్లులో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

కొత్తచెరువు :జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని స్పెషలాఫీసర్ ఓబులపతి తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జన్మభూమిపై వివిధశాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో 2నుంచి 11వరకు రెంటు టీమ్‌లుగా అధికారులు ఈసభలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పథకాలు పొందిన వారితో చర్చావేదిక నిర్వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందించాలన్నారు. ఈసమావేశంలో ఎంపిడిఒ రఘునాథ్‌గుప్త, తహశీల్దార్ వసంతకుమార్, ఎఒ సతీష్‌బాబు, పశువైద్యశాఖ ఎడి పాటిల్ మల్లేష్‌గౌడ్, ఇరిగేషన్ జెఇ ప్రసన్నకుమార్, ఆర్‌డబ్ల్యు జెఇ శ్రీనివాసులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు అందుబాటులో బ్యాంకు సేవలు

ప్రజాశక్తి-కదిరి

ఖాతాదారులకు అందుబాటులో అన్నిరకాల సేవలు అందిస్తున్నామని, డిపాజిట్లకు అత్యధిక వడ్డీ చెల్లిస్తున్నామని, స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎన్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్టేట్‌బ్యాంక్‌లో వివిధరకాల డిపాజిట్లకింద అధిక వడ్డీలు చెల్లిస్తున్నామన్నారు. ఇవేకాక ఎస్‌బిఐ మీచువల్ ఫండ్స్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఖాతాదారులకు డిపాజిట్లతోపాటు వివిధరకాల రుణాలు కూడా అందిస్తున్నామన్నారు. గృహ, విద్య, కారు రుణాలతోపాటు వ్యక్తిగత రుణాలు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. వీటిని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్‌లో త్వరగా సేవలందించడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులు ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి నెట్, మొబైల్ బ్యాంకింగ్‌ను ఉపయోగించుకోవాలన్నారు. బ్యాంక్‌లకు రాకుండా నగదును తీసుకోవడానికి పట్టణంలో 8 ఎటిఎంలు అందుబాటులో ఉంచామన్నారు. వీటిని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ శ్యామ్‌బాబు మాట్లాడుతూ ఖాతాదారులందరూ తమ ఖాతాలతో ఆధార్, పాన్‌కార్డులను లింక్ చేసుకోవాలని కోరారు. ఈసమావేశంలో బ్యాంక్ ఇంజనీర్ కొమ్ము విజయభాస్కర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

411రేషన్‌కార్డులు మంజూరు

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండలంలోని 12 పంచాయతీల్లోనూ 411రేషన్‌కార్డులు మంజూరైనట్లు తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత జన్మభూమిలో రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకున్నవారికి కొత్తకార్డులు వచ్చాయన్నారు. ఈకార్డులను జన్మభూమి గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిస్తామన్నారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఆర్టీసి కార్మికుల అక్రమ బదిలీలు వెంటనే ఆపాలని కార్మికులను వేధిస్తున్న డిపో మేనేజర్లను సస్పెండ్ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ యూనియన్ నాయకులు, కార్మికులు డిపోముందు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండ, కళ్యాణదుర్గ, కదిరి డిపో మేనేజర్లు కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు. అనవసరంగా బదిలీలు చేస్తున్నారన్నారు. కదిరి డిపోలో సెస్పెండ్ చేసిన సుధాకర్‌రెడ్డిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. న్నారు. ఈకార్యక్రమంలో రమణప్ప, చెన్నప్ప, మోహన్, ఆదెన్న, పెద్దన్న, కలీల్, మల్లికార్జున, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

నేడు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పట్టణంలోని ఎనుములపల్లి సమీపంలోని శిల్పారామంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పాలనాధికారి రమేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5నుంచి 8గంటలవరకు మదనపల్లి సూర్య నృత్య ఆకాడమివారిచే కూచిపూడీ, భరతనాట్యం, సినిమా పాటల నృత్యాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఛీప్‌విప్ విఫ్ పల్లెరఘునాథ్‌రెడ్డి, నాయకులు కొండసాని సురేష్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాజ్యాధికారంతోనే బడుగుల అభివృద్ధి

వజాశక్తి-కొత్తచెరువు

రాజ్యాధికారంతోనే బడుగుల అభివృద్ధి జరుగుతుందని బిసి ఉద్యోగుల సంక్షేమసంఘం అధ్యక్షులు అంపావతి గోవిందు తెలిపారు. నియోజకవర్గంలోని బిసి, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, రాజకీయ జెఎసి ఆధ్వర్యంలో మండలంలోని చిన్నబోయనపల్లి, కదిరేపల్లి, బండమీదపల్లి, నారేపల్లి, మైలసముద్రం, కేశాపురం గ్రామాల్లో కరపత్రాలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేఎన్నికల్లో నియోజకవర్గం బిసి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గఫార్, సామాజిక న్యాయపార్టీ నాయకుడు కె.సాయిశీను, ఎస్.ఇర్ఫాన్, బిసి విద్యార్థుల సంఘం గాండ్ల వీర, బాబుసాబ్, శ్రీరాములు, భైరవ, వీరనారప్ప, వెంకటరమణ, రమేష్, రామచంద్ర, గంగాధర్, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో పోలీసు కవాతు

ప్రజాశక్తి-కదిరి

నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అర్ధరాత్రి పొద్దుపోయేంతవరకు వీధుల్లో అల్లర్లు చేయకుండా, ఆనందోత్సహాలమధ్య ఇతరులకు ఇబ్బందిలేకుండా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. మానసిక ప్రశాంతంకోసం వివిధ ప్రార్థనాస్థలాలకు వెళ్లాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా అతిగా ప్రవర్తించినట్లు తెలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ సిఐ గోరంట్ల మాధవ్, రూరల్ సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ గోపాలుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ‘పల్లె ’

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా ప్రజానీకానికి, నియోజకవర్గం ప్రజలకు ఛీప్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈయేడాదిఅంతా ప్రజలు సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

మహబూబ్‌సుబహాని ఉరుసు

ప్రజాశక్తి-కొత్తచెరువు

మండలపరిధిలోని కన్నిశెట్టిపల్లి గ్రామంలో మహబూబ్‌సుబహాని ఉరుసు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రతియేడాది ఉరుసు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం, ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ సూర్యనారాయణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్‌జె.రత్నాకర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్‌జె రత్నాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పెద్దవెంకమరాజు కళ్యాణమండపంలో సత్యసాయి పూర్వ విద్యార్థులచే ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది అని అన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు. చిన్నతనంలోనే వారిలో మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, విద్యపై శ్రద్ధకలిగే విధంగా బోధిస్తే, సమాజానికి ఎంతో ఉపయోగమన్నారు. సత్యసాయి విద్యా సంస్థల్లో మానవతా విలువలతోకూడిన విద్యనందించడం జరుగుతోందన్నారు. తల్లిదండ్రుల తరువాత గురువుల పాత్రే ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. గురువులకు ఉన్నత గౌరవం ఎవరికి ఉండదన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు సమకూర్చిన మానవతా విలువలు కలిగిన పుస్తకాలు, క్రీడా పరికరాలను ప్రధానోపాధ్యాయులకు రత్నాకర్ అందించారు. ఈకార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ జనార్ధన్‌రెడ్డి, ఎంఇఒలు గోపాల్‌నాయక్, వెంకటరమణనాయక్, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్

శరవేగంగా కియా కార్ల పరిశ్రమ పనులు


మోడల్ షాపు

ప్రజాశక్తి-పెనుకొండ రూరల్

మండల పరిధిలోని అమ్మవారిపల్లి సమీపం జాతీయ రహదారి పక్కన శరవేగంగా కియా కార్ల పరిశ్రమ పనులు జరుగుతున్నాయి. ఈ పరిశ్రమలో గత కొన్ని నెలలుగా 1, 2, 3, 5 ఫేజ్‌లుగా భూమి పనులు చదును చేస్తున్నారు. 95శాతం పనులు పూర్తి అయ్యాయి. 1, 2, 3, 5 ఫేజ్‌లలో పనులు పూర్తికాగా 4వ పేస్‌లో 20శాతం పనులు చేస్తున్నారు. నెలలోపు టౌన్‌షిప్, శిక్షణా కేంద్రం, బాడీ బిల్డర్ వర్క్‌షాపు, సీ ఫుడ్ వర్క్, ఇంధనం, కార్లు నిల్వచేయడానికి కూల్‌పుట్‌షాపు, ట్రైనీ షాపు, మోడల్ షాపు, అపరిమిత రహదారులు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రెవెన్యూశాఖ సేకరించిన 600 ఎకరాలలో పనులు అనతికాలంలోనే జోరుగా జరుగుతున్నాయి. దక్షిణ కొరియాకు చెందిన కియా కార్లపరిశ్రమ రూ.13,500 కోట్లతోదేశంలోనే అతిపెద్ద పరిశ్రమగా ఏర్పాటు కానుంది. ఈ పరిశ్రమ ఏర్పాట్లు పూర్తి అయితే 40వేల మదికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని జిల్లా అధికారులు పేర్కొంటున్నారు. నీటి నిల్వకోసం అతిపెద్ద ట్యాంకు నిర్మిస్తున్నారు. ఇప్పటికే గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి కియా పరిశ్రమ కోసం పైప్‌లైన్ పనులు జోరుగా జరుగుతున్నాయి. వీటికి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుతోపాటు విద్యుత్ సరఫరా పనులు చేస్తున్నారు. త్వరగా నిర్వహించడానికి ఒక్కో యూనిట్‌కు ఒక టెక్నికల్ ఇంజనీర్‌ను నియమించారు. పరిశ్రమకు అవసరమైన యంత్రాలు పరికరాలను నిల్వ ఉంచడానికి 82 ఎకరాల్లో డంపింగ్‌యార్డ్ పనులు చేస్తున్నారు. అలాగే అమ్మవారిపల్లి సమీపం వద్ద జాతీయ రహదారి పై ఫ్లైఓవర్ పనులు చేపట్టాల్సి ఉంది. ఈ పరిశ్రమకు అనుబంధంగా మరో 18 పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటుకానున్నాయి. 2019 మార్చి నాటికి కియా కార్ల పరిశ్రమ నుంచి కార్ల ఉత్పత్తిచేసేలా అధికారులు కృషిచేస్తున్నారు. అంతేగాక అమ్మవారిపల్లి, కురుబవాండ్లపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించాలని కోరుతున్నారు.


తాత్కాలికంగా నిర్మిస్తున్న కియా కార్యాలయం

రాజీవ్‌కాలనీలో న్యూఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం కల్చరల్

స్థానిక రాజీవ్‌కాలనీలో రాజీవ్‌కాలనీ వైఎస్సార్‌సిపి నాయకురాలు ప్రశాంతి ఆధ్వర్యంలో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. మాజి ఎంపి అనంత వెంకట రామిరెడ్డి, సమన్వయకర్త నదీంఅహ్మద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవి శివారెడ్డి, నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. నూతనంగా రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

అలరించిన హాస్యవల్లరి

ప్రజాశక్తి- అనంపురం కలెక్టరేట్

గడిచిన సంవత్సరంలో ఎదురైన ఆనందాలు, కష్టాలు, నష్టాలు, మరచిపోతూ 2018 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆర్‌డిటి ఎకాలజీ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన హాస్యవల్లరి అలరించింది. ఆర్‌డిటి ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, తెలుగు సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కదలిక ఇమాం తదితర ప్రముఖులు హాజరై హాస్యవల్లరిలో పొడుపు కథలు, సామెతలతో అలరించారు. జీవిత అనుభవాలను మేళవించి నిర్వహించిన హాస్యవల్లరి ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆర్‌డిటి ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా హాస్యవల్లరి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ జిల్లాలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా అభివృద్ధి జిల్లా ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు ఆయుర్ ఆరోగ్యాలతో, ఐశ్వర్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, కలెక్టర్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

2018 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జిల్లా మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ జి.వీరపాండియన్, జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్ కుమార్, సంయుక్త కలెక్టర్ టికె.రమామణి, జెసి- 2 సయ్యద్ ఖాజామొహిద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లెరఘునాథ్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్, జడ్పీ చైర్మన్ పూల నాగరాజు, డిఆర్‌ఓ రఘునాథ్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆయు,ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు.

సామాజిక సేవ చేస్తాం

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

సామాజిక సేవలో ప్రగతి మహిళా మండలి తరపున సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటామని ప్రగతి మహిళా మండలం అధ్యక్ష కార్యదర్శులు త్రివేణి ప్రభ రాజేశ్వరి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ప్రగతి మహిళా మండలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ ఆటల పోటీలు నిర్వహించుకున్నారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే మహిళా మండలి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రత్నా, మల్లికార్జున జాయింట్ సెక్రటరీ లక్ష్మీ, మధు పాల్గొన్నారు.



వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న మహిళలు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బికె పార్థసారథి

పరిగి అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే బికె పార్థసారథి రూ.6కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పరిగి

పరిగి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే బికె పార్థసారథి పేర్కొన్నారు. పరిగి నుండి బోరెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. మండల కేంద్రంలో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.2కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు శంకుస్థాపనలను ఆయన నిర్వహించి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.6లక్షలతో ఏర్పాటు చేసిన పాఠశాల భవన నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా వైశ్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పరిగి వైశ్యసంఘం కమ్యూనిటీ హాలు నిర్మించాలని వారు కోరడంతో నిధులు త్వరితగతిన మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. పరిగిలో పరిగిలో ప్రతి వీధికి సిమెంట్‌రోడ్లు నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలనే ముఖ్యఉద్దేశంతో రూ.2కోట్లతో చంద్రన్న బాట పథకం ద్వారా రోడ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. అనంతరం సీతారాంపురం బోరెడ్డిపల్లి, బోయపేట, తదితన కాలనీలలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యనారాయణ, జడ్పీటీసీ సూర్యనారాయణ, కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్ ఈశ్వరప్ప, సుధాకర్‌రెడ్డి, కున్ని, హనుమయ్య, చౌడప్ప, శివ పలువురు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు ఇవ్వకపోతే తగిన బుద్ధిచెబుతాం

బలిజసంఘం నాయకులు

ప్రజాశక్తి-బాగేపల్లి

రాబోవు నెలరోజుల్లోగా 2ఎ రిజర్వేషన్ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో తగిన బుద్ధిచెబుతామని బలిజ సంఘం మాజీ అధ్యక్షుడు ద్వారకనాథ్ ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఆదివారం బాగేపల్లిలో కర్నాటక మహాసభ తరపున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అధ్యక్ష ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపి బిసి మోహన్, విశ్రాంత డిఐజి ఎంసి మూర్తి, నాయకులు మునిరాజ్, మాజీ శాసన సభ్యులు ఎ.నాగరాజు, బిజెపి జిల్లా నాయ కులు రామ లింగప్ప, డా.జగన్నాథమ్ సభకు హాజర య్యారు. ఈ సందర్భంగా ద్వారకనాథ్ మాట్లాడుతూ 1994 వరకు కర్నాటక ప్రభుత్వాన్ని పాలించే పాలకులు బలిజలకు 2ఎ రిజర్వేషన్‌ను ఇచ్చారని చెప్పారు. 1994లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2ఎ రిజర్వేషన్‌ను 3ఎను మార్పిం దన్నారు. అప్పటినుండి అన్ని రంగాల్లోనూ బలిజలు వెనుకబడ్డారని తెలిపారు. 2011 అధికారంలోకి వచ్చిన బిజెపి బలిజ కులాన్ని 2ఎగా మార్చి విద్యకు మాత్రమే రిజర్వేషన్‌ను పరిమితం చేసిందన్నారు. ఇదే సంవత్సరం మే లో జరిగిన బలిజ సమావేశంలో సిద్ధరామయ్య రిజర్వేషన్‌ను పరిశీలించి ఇస్తామని తెలిపినా ఇంత వరకు పట్టించు కోలేదన్నారు. రానున్న రోజుల్లో రిజర్వేషన్లు ఇవ్వకపోతే తగిన బుద్ధి చెబుతా మని హెచ్చరించారు. బెంగళూరు ఎంపీ మోహన్ మాట్లాడుతూ అగ్రకులాల్లో ఉన్న శ్రీమంతులే ఈ కులానికి విరోధులని తెలిపారు. డాక్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ తాలూకా పరిధిలో బలిజలు ఎంతో మంది భృతిలేక వలసలు వెళుతున్నారని చెప్పారు. ఇళ్ల పట్టాలు కూడా ఇవ్వలేని పరిస్థితి అని ఆయన తెలిపారు. అనంతరం 300 మంది విద్యార్థులకు కైవారం తాతయ్య ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామలింగప్ప, నాగరాజు, నరసింహానాయుడు, మూర్తి, శంకరప్ప, మంజుళానాయుడు, చైతన్య మురళీ, వెంకటాద్రి, అనంత్‌కుమార్, గోపీనాథ్, కైవారం సాహిత్య పరిషత్ శ్రీనివా సులు, చంద్ర మోహన్, ధీరజ్, అంజి పాల్గొన్నారు.


జ్యోతిప్రజ్వలన చేస్తున్న నాయకులు

గుంతలమయమైన రహదారి

ప్రజాశక్తి - సోమందేపల్లి

మండల పరిధిలోని గుడిపల్లి, తుంగోడు రహదారిలో తారురోడ్డుపై గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. జాతీయరహదారి 44లోని పాపిరెడ్డిపల్లి నుంచి హిందుపురం రోడ్డులోని తుంగోడు క్రాస్ వరకు సుమారు 6కిలోమీటర్లు గతంలో తారు రోడ్డు నిర్మించారు. ఈ ప్రాంతంలో కంకర ఫ్యాక్టరీ ఉండడంతో టిప్పర్లు అధికలోడుతో వెళుతుండడంతో రోడ్డు దెబ్బతింటోందని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. దీంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అదే విధంగా మండల పరిధిలోని మండ్లి, ముద్దపుకుంట గ్రామాలలోను తారురోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జూలుకుంట నుంచి 3కిలోమీటర్లు ఉన్న మండ్లి, ముద్దపుకుంట గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారయింది. తారు రోడ్డు ఏర్పాటు చేసిన గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తారురోడ్డుపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


గుంతలమయంగా మారిన తుంగోడు రోడ్డు

2 నుంచి జన్మభూమి-మాఊరు

ప్రజాశక్తి-గుడిబండ

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈ నెల 2 నుంచి చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని పంచాయతీల వారీగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్నా సమస్య పరిష్కారం కానివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పింఛను, రేషన్‌కార్డులు, ఇళ్లకు సంబంధించి ముఖ్యంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. 2న శంకరగల్లు, 3న కెఎన్‌పల్లి, చిగతుర్తి, 4న మోరుబాగల్, గుణేమోరుబాగల్, 5న కొంకల్లు, ఎస్.రాయాపురం, 6న కరికెర, 7న రాళ్లపల్లి, 8న ఉదుగూరు, 9న మందలపల్లి, 10న జమ్ములబండ, 11న గుడిబండ పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

కూరగాయల మార్కెట్‌కు స్థల సమస్య

ఇబ్బందుల్లో ప్రజలు, చిరువ్యాపారులు



రోడ్లపై కూరగాయలు విక్రయిస్తున్న చిరువ్యాపారులు

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

65 వేల జనాభా కల్గిన ఉరవకొండ పట్టణంలో కూరగాయాల మార్కెట్‌కు స్థల సమస్య నెలకొంది. మార్కెట్‌కు స్థలం లేకపోవటంతో టోకు, చిల్లర వర్తకులు ప్రధాన రోడ్లపై గంపల్లో, తోడుపు బండ్లపై విక్రయాలు సాగిస్తూ జీవనం గడుపుతున్నారు. సరైన కూరగాయాల మార్కెట్ కల్పించటంలో అధికారులు, పాలకులు విఫలమయ్యాయని వర్తకులు ఆందోళన చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 7 సంవత్సరాల క్రితం స్థానిక సత్యసాయి దేవస్థానం సమీపంలో రూ.2 లక్షలు వెచ్చించి మార్కెట్‌ను ప్రారంభించారు. అయితే అక్కడ మౌలిక సదుపాయాలు, మలమూత్ర విసర్జన లేకపోవటంతో కొనుగోలుదారులు, విక్రయదారులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని అప్పట్లో పలువురు అభ్యంతరం తెలిపారు. అయినా నాయకులు పట్టించుకోకుండా అక్కడ మార్కెట్‌ను ప్రారంభించారు. అయితే ఆస్థలంలో క్రయ, విక్రయాలు జరగలేదు. దీంతో విక్రయదారులు పట్టణంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా గంపల్లో, తోపుడు బండ్లపై అమ్మకాలు సాగిస్తు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరు ప్రతిరోజూ పోలీసుల వేధింపులకు గురవుతూ భయాందోళన నడుమ విక్రయాలు సాగిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించాలని సర్పంచులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా వారు పట్టించుకోవటం లేదని విక్రయదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ఓ టోకు వర్తకుడు కబ్జాచేసుకుని అందులో చిల్లర వ్యాపారస్తులకు పోటీగా వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీ ధాటికి చిల్లర వర్తకులు తట్టుకోలేకపోతున్నారు. ఇదిలావుంటే పంచాయతీ క్వాటర్స్ సమీపంలో మాజీ ఉపసర్పంచ్ బంధువులు సైతం టోకు వ్యాపారం సాగిస్తున్నారు. దేవస్థాన సమీపంలోని ప్రయివేటు స్థలంలో ఏకంగా కూరగాయాల మార్కెట్ ఏర్పాటు చేసి చిరువ్యాపారల కడుపులు కొడుతున్న ఇరువురి టోకు వర్తకుల మధ్య ఆదిపత్య పోరు సాగుతోంది. వీరి నడుమ చిల్లర వర్తకులు నలిగిపోతున్నారు. చిల్లర వ్యాపారస్తులకు సరైన మార్కెట్ సదుపాయం లేక రోడ్ల పక్కన విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మార్కెట్ నిర్వహణకు అనువైన స్థలాన్ని కేటాయించాలని పట్టణ ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.



కబ్జాకు గురైన పంచాయితీ స్థలం

ప్రభుత్వ విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రజానాట్య మండలిపై ఉందని సిపిఐ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి అన్నారు.ఆదివారం పాత గుంతకల్లులోని హమాలీ కార్యాలయంలో ప్రజానాట్య మండలి పట్టణ మహాసభ జరిగింది.ఈ సభకు ముఖ్య అథితిగా సిపిఐ పట్టణ కార్యదర్శి వీరభద్ర స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలను విస్మరించాయన్నారు. ఆ ప్రభుత్వాల విధానాలపై తిరగబడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఈ విషయంపై ప్రజానాట్యమండలి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య వంతులను చేయాలన్నారు.అందుకోసం నిష్ణాతులైన కళాకారులను వెలికితీసి కొత్తకొత్త పాటలు,కళారూపాలు రూపొందించుకుని ప్రజలను జాగృతం చేసి పోరాటాలకు సిద్ధం చేయాలని కోరారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జివివి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా టి.పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా థామస్‌ఎడ్విన్, కోశాధికారిగా బి.సన్నన్న, సహాయ కార్యదర్శిగా ఉసేన్‌వలితో పాటు మరో తొమ్మిది మంది కళాకారులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసి.కుల్లాయప్ప, జిల్లా సమితి సభ్యులు అబ్దుల్‌వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజామన్ననే ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన సంపద

జయరామిరెడ్డి ఉద్యోగ విరమణ సభలో వక్తలు

ప్రజాశక్తి - నల్లమాడ

ప్రజల మన్ననే ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన సంపద అని పలువురు వక్తలు పేర్కొన్నారు. నల్లమాడ డిప్యూటీ తహశీల్దారు జయరామిరెడ్డి ఉద్యోగ విరమణ, వీడ్కోలు సమావేశం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. తహశీల్దారు అబ్దుల్ అమీద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ డిటి.జయరామిరెడ్డి సేవలును కొనియాడారు. ఈసందర్భంగా జయరామిరెడ్డి మాట్లాడుతూమాజీ రాష్ట్ర పతి నీలం సంజీవరెడ్డికి భూమిపట్టా ఇచ్చే భాగ్యం రెవెన్యూ ఉద్యోగిగా తనకు దక్కిందని గర్వంగా చెప్పారు. ఈసందర్భంగా డిటి. జయరామిరెడ్డి దంపతులను నల్లమాడ, తలుపుల మండలాల రైతులు, కదిరి డివిజన్ పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు, రాజకీయ పార్టీల నాయకులు, జిల్లాలో వివిధ శాఖలో పనిచేసే ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో రామమోహన్, పెనుకొండ ఆర్డీవో రామమూర్తి, టిడిపి నాయకులు, డిసిఎంఎస్ మాజీ అద్యక్షులు కేశవరెడ్డి, ఎంపిపి బ్రహ్మానందరెడ్డి, వైసిపి నాయకులు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి , టిడిపి మండల కన్వీనరు మైలే శివశంకర, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల మాజీ అద్యక్షులు అగిశం ప్రతాప్, పూర్వపు కదిరి సమితి మాజీ ప్రసిడెంట్ రామానాయక్, కాంగ్రెస్ నాయకులు గౌస్‌బాషా, నల్లమాడ ఎంపిటిసి సభ్యులు చంద్రాయుడు, ఎంఇఓ వేమనారాయణ, ఎంపిడిఓ ఇల్సన్, ఏఓ ఓబిరెడ్డి, యర్రవంకపల్లి హెచ్ఎం భాస్కర్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబరు రషీద్, ఆర్‌లు నాగరాజు, శ్రీధర్, వీఆర్వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు ద్వారా మండల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-తనకల్లు

సౌమిత్ చారిటబుల్ ట్రస్టు ద్వారా తనకల్లు మండలాన్ని అభివృద్ధి చేస్తామని బిళ్లూరువాండ్లపల్లికి చెందిన సేవాకర్త రామమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బిళ్లూరువాండ్లపల్లిలో సౌమిత్‌ఛారిటబుల్ ట్రస్టును మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా రామోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను నిరుపేద రైతు కుటుంబంలో పెరిగానన్నారు. బిటెక్ విద్యను అభ్యసించి, ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డానన్నారు. స్వగ్రామంతోపాటు మండలానికి సేవ చేయాలనే సంకల్పంతో ట్రస్టును ప్రారంభించానన్నారు. అందుకు మీడియాకూడా అందుకు సహకరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కడపల మాట్లాడుతూ చిన్నవయస్సులోనే సేవ చేయడానికి ముందుకు రావడం హర్షించతగ్గవిషయమన్నారు. ఈకార్యక్రమంలో నల్లమాడ జడ్పీటీసీ జక్కల ఆదిశేషు, శ్రీనివాసులనాయుడు, రామమోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులసంఘాల పేరిట రాజకీయం తగదు

ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

ప్రజాశక్తి-గుత్తి

కుల సంఘాల పేరిట రాజకీయాలు తగదని ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ అన్నారు. సంఘాలు ఆయా సామాజిక వర్గాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పారిశ్రామిక వేత్త, మాజీ సర్పంచ్ పివి రమణ ఫ్యాక్టరీ ఆవరణలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు శ్రీనివాస రాయల్ అధ్యక్షతన ఏర్పాటు అయిన సభకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతు సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కులను కాపాడుకోవాలని చెప్పారు. ప్రస్తుత సమాజంలో విద్య ముఖ్యమన్నారు. ప్రతి ఒక విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. సంఘం పెద్దలు కూడా సంఘీయులకు చేయుతనివ్వాలని ఆయన అన్నారు. బలిజల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కాపు కార్పోరేషన్‌లో నిధులున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్వయం ఉపాధి కింద రాయితీ రుణాలను ఇస్తున్నామని వాటి ద్వారా లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రాయితీ రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు ఇబ్బంది కలిగిస్తే తమ దృష్టికి తేవాలన్నారు. మండలంలో కళ్యాణ మండపం ఏర్పాటు కు తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కళ్యాణ మండపం ఏర్పాటుకు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

స్థల సేకరణ కోసం చర్యలు చేపడతామన్నారు. అనంతపురం టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు, బలిజ సంఘం నాయకులు రాయల్ మురళీ మాట్లాడుతు కళ్యాణ మండపం ఏర్పాటుకు రూ.1.16 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం నాయకులు డిఎస్‌పి శ్రీనివాసులు, వెంకటరాముడు, పివి రమణ, పూల రమణ, ఆముదాల వెంకటరాముడు, పులికొండ, నాగరంగప్రసాద్, గోవిందరాజులు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-గుత్తి

స్థానిక వక్కల కుంట సమీపంలో సాహెబ్ కట్ట వద్ద ఉన్న దర్గా లో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హజరత్ సయ్యద్ షా అలీ హుసేని సుహ్ రవర్ధీ ఉరుసు సందర్భంగా ఆయన ప్రార్థనలు చేశారు. ఉరుసు కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హరినాథ్‌గౌడ్, దిల్కా శీనా, టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు అబ్దుల్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి- మాఊరు

ప్రజాశక్తి విలేకరులు

పుట్లూరు : మండలంలో జనవరి 2 నుంచి జన్మభూమి మనఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇఒఆర్‌డి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. 2న ఎ.కొండాపురం, ఎస్.కొండేపల్లి, గాండ్లపాడు, 3న ఎస్.గూడూరు, అరకటివేముల, 4న దొసలేడు, సూరేపల్లి, 5న చెర్లోపల్లి, మడ్డిపల్లి, 6న చాలివేముల, కుమ్మనమల, రంగరాజుకుంట, 8న జంగమరెడ్డిపేట, వెల్లుట్ల, 9న కడవకల్లు, కందికాపుల, బాలాపురం, 10న సి.వెంగన్నపల్లి, తక్కాలపల్లి, కోమటికుంట్ల, గరువుచింతలపల్లి, 11న పుట్లూరు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఓబుళదేవరచెరువు : జనవరి 2నుంచి ప్రారంభమయ్యే ఐదోవిడత జన్మభూమి మాఊరు గ్రామసభలపై మండలపరిషత్ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ నాగరాజు, తహశీల్దార్ ఎల్ రెడ్డి మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయడానికి ప్రతి అధికారి కృషి చేయాలని కోరారు.

జన్మభూమి కమిటీలను రద్దు చేయాలి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

టిడిపి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలిందని సిపిఐ నాయకులు విమర్శించారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పార్టీకార్యలయ ఆవరణంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, గోపాల్, నారాయణ, లింగన్న, తాడిపత్రి నియోజక వర్గం సహయకార్యదర్శి వెంకటరాముడు యాదవ్ తదితరులు మాట్లాడుతూ బిజెపి, టిడిపి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంతో విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసేందుకు సిద్దం కావాలని కోరారు. జనవరి 2 నుంచి నిర్వహించే జన్మభూమి మావూరు గ్రామసభలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గనాయకులు రంగయ్య, శింగనమల నారాయణస్వామి, దళితహక్కుల పోరాటసమతి జిల్లా నాయకులు రామాంజినేయులు, కిష్టిపాడు, అప్పేచెర్ల గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణమాఫీ వర్తించని రైతులకు మరో అవకాశం

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండలపరిధిలో రుణమాఫీ వర్తించని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్.షాదాబ్ కోరారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ దరఖాస్తులను అనంతపురంలోని గుత్తిరోడ్డులోని మార్కెట్‌యార్డులో అందించాలన్నారు. ఈఅవకాశాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నల్లచెరువు : మండలంలో రుణమాఫీ వర్తించని ఆయా గ్రామాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు కోరారు. ఈమేరకు ఎఒ లక్ష్మీప్రియ, ఎఇలు కవిత, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ వర్తించని అర్హులైన రైతులు అనంతపురంలోని గుత్తిరోడ్డులో గల మార్కెట్‌యార్డు వద్ద తమ దరఖాస్తులు అందజేయాలన్నారు. 31నజరగాల్సిన రుణ ఉపసమన సమావేశం 1వతేదీకి వాయిదా పడిపందన్నారు.

పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



















మహిళా శక్తికి మరింత పదును



సాధికారమిత్రలకు శిక్షణ ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

కుటుంబ ఆర్థిక స్థితితోపాటు సమాజ ఆర్థిక స్థితి గతులను మార్చే శక్తి స్వయం సహాయక సంఘాలకు ఉంది. రాష్ట్రంలో ఆదర్శంగా ఉన్న డ్వాక్రా సంఘాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. ప్రజాప్రతినిధులుగా ఉద్యోగ, ఉపాధి తదితర రంగాల్లో మహిళలు దూసుకువెళు తున్నారు. వారికి మరింత నాయకత్వ లక్షణాలు, యాజమాన్య భావాలు పెంపొందించేందుకే అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మండలంలో 453 స్వయం సహాయక సంఘాల అధ్యక్షులకు శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణలోని అంశాలు : ఈ దిశలో మండలంలోని 453 మందిని సాధికార మిత్రలుగా ఎంపిక చేసి వారికి దశలవారీగా స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ ఇస్తున్నారు. 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర చొప్పున పనిచేయాలని వారికి ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ఎలా వివరించాలన్న అంశంపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ నాలుగు రోజుల నుంచి కొనసాగుతోంది. ట్రైనర్ అనిత, మహేశ్వరి, మండల సీసీలు పద్మావతి, ఈశ్వరమ్మ, ఓబులేసు శిక్షణ ఇస్తున్నారు.

సంఘాల బలోపేతానికి దోహదం

సంఘాల బలోపేతానికి ఈ శిక్షణ దోహదపడుతుంది. పొదుపుపై క్రమశిక్షణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన, చేపడుతున్న అభివృద్ధి, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఇతరులకు తెలియజేయటం, సమస్యలు, లోపాలపై చర్చించుకోవటం ఇలా గ్రామాల్లో నాయకత్వం పెంపొందించుకోవడానికి శిక్షణ ఇస్తున్నాం. దీనిపై మహిళలు ఉత్సాహం చూపుతున్నారు.



శివకుమార్‌రెడ్డి, ఎపిఎం

ఆశాలకు కనీస వేతనాల కరువు

ప్రజాశక్తి-నార్పల

నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం పరితపిస్తున్న ఆశావర్కర్ల జీవితాలు చాలీచాలనీ వేతనాలతో అధ్వానంగా మారాయి. ప్రభుత్వం ఆశావర్కర్లకు పనిని బట్టి పారితోషికం ఇస్తామని చెప్పి నియమించింది. ప్రతి వెయ్యి మందికి ఒక ఆశావర్కర్‌ను నియమించింది. గర్భిణీలకు సలహాలు సూచనలిస్తూ వారు కాన్పు అయ్యాక తల్లీబిడ్డ సంక్షేమం కోసం పాటుపడే ఆశా కార్యకర్తలకు సరైన వేతనాలు ఇవ్వకపోవడంతో వారి పరిస్థితి దుర్భరంగా మారింది. శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 200 మందికి పైగా ఆశావర్కర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల నిత్యవసర సరుకులు పెరిగి కుటుంబ పోషణ కష్టతరమైందని కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గర్భిణీలు, బాలింతలకు అన్ని సౌకర్యాలు అందించే ఆశా కార్యకర్తల ఇబ్బందులను గుర్తించి వేతనాలను పెంచాలని కోరుతున్నారు. ఆశాలు వారంలో రెండు రోజులు ఫీల్డ్ విజిట్ చేయాల్సి వుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీల పేర్లు నమోదు చేసి పౌష్టికాహారం అందించాలి. గర్భిణీలు ప్రసవం అవయ్యాకా పిల్లలకు టీకాలు వేయించే పూర్తి బాధ్యత వారిపైనే ఉంటుంది.

అస్తవ్యస్తంగా పారిశుధ్య వ్యవస్థ

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని సుల్తాన్‌పేటలో అస్తవ్యస్తంగా పారిశుధ్య వ్యవస్థ నెలకొంది. కాలనీలో డ్రయినేజ్ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. మురుగునీరు రోడ్డుపై నిల్వఉండటంతో దోమలు వృద్ధి చెంది పలువురు రోగాల బారినపడుతున్నారు. పాలకులు, అధికారులు మారుతున్నారేగానీ డ్రయినేజీ సమస్యల తీరటం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువులా డ్రయినేజీలను ఏర్పాటు చేస్తే రోగాలను కొద్ది వరకైనా అరికట్టవచ్చు. ద్విచక్రవాహనదారులు వెళుతున్న సమయంలో నీరు పారుతుండడంతో వాహనాలు అదుపుతప్పి కిందపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా వారు పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా డ్రయినేజీని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

హోరాహోరీగా బాలికల గ్రిగ్స్ పోటీలు

ప్రజాశక్తి-నార్పల

నార్పల ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న మిల్కాసింగ్ జోన్ ఎపి స్కూల్ గేమ్స్ గ్రిగ్స్ పోటీలు ఆదివారం హోరా హోరీగా సాగాయి. నాలుగురోజులుగా క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారు. ఆదివారం వివిధ పాఠశాలలకు చెందిన బాలికలకు హ్యాండ్‌బాల్, వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, లాంగ్‌జంప్, రన్నింగ్ తదితర పోటీలు నిర్వహించారు.

2 నుంచి జన్మభూమి - మాఊరు

ప్రజాశక్తి విలేకరులు

నార్పల : మండలంలో ఈనెల 2 నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సాల్మన్‌రాజ్ తెలిపారు. 2న నాయనపల్లి, వెంకటాంపల్లి, 3న నడిమిదొడ్డి, చామలూరు, 4న కేసేపల్లి, గడ్డంనాగేపల్లి, 5న గంగనపల్లి, పప్పూరు, 6న రంగాపురం, గూగూడు, 8న సోదనపల్లి, గుంజేపల్లి, 9న బండ్లపల్లి, సిద్ధిరాచెర్ల, 10న దుగుమర్రి, బొందలవాడ, 11న నార్పలలో జన్మభూమి మాఊరు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సభల్లో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఉరవకొండ టౌన్ : ఈనెల 2 నుంచి జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 2న బూదగవి, వెలిగొండ, 3న నెరమెట్ల, రాయంపల్లి, 4న రాకెట్ల, మోపిడి, 5న పెద్దకౌకుంట్ల, 6న చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, 7న ఆమిద్యాల, వ్యాసాపురం, 8న షెక్షానుపల్లి, లత్తవరం, 9న రేణుమాకులపల్లి, నింబగళ్లు, 10న ఇంద్రావతి, 11న ఉరవకొండలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శివకుమార్, ఎంపిపి సుంకురత్నమ్మ తెలిపారు.

పెద్దపప్పూరు : మండల వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాన్ని ఈనెల 2 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అనురాధ తెలిపారు. 2న జూటూరు, ధర్మాపురం, 3న చెర్లోపల్లి, గార్లదిన్నె, పసలూరు, 4న చీమలవాగుపల్లి, నరసాపురం, కుమ్మెత, 5న దేవునిఉప్పలపాడు, చిన్నయక్కలూరు, 6న అమ్మిదిన్నె సోదనపల్లి, 7న నామనాంకుపల్లి, చిక్కేపల్లి, 8న ముచ్చుకోట, వరదాయపల్లి, 9న తబ్జూలా, చాగళ్లు, 10న పెద్దపప్పూరులో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అలసత్వం వీడండి

మండలస్థాయి అధికారులపై జిల్లా అధికారుల ఆగ్రహం

ప్రజాశక్తి - కూడేరు

మండలస్థాయి అధికారులు తమ విధినిర్వాహణ పట్ల అలసత్వం వీడాలని జిల్లా స్థాయి అధికారులు చివాట్లు పెట్టారు. ఆదివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రమామణితోపాటు జాయింట్ కలెక్టర్-2 ఖాజామోహిద్దీన్ తదితరులు విడియోకాన్ఫరెన్సులో మాట్లాడుతూ అధికారులు తమ పనితీరును మార్చుకోవాలని సూచించారు. మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల ప్రోగ్రెస్ అధ్వానంగా ఉందన్నారు. ఈ విషయంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన సత్వరం చేపట్టాలని ఆదేశించారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులకు రసీదులు ఇవ్వాలని సూచించారు. జన్మభూమిలో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా గత ఏడాదిలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమేరకు తీర్చామన్న వాస్తవ రికార్డులను అందుబాటులో ఉంచుకుని ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కోదండరాయుడు, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ, తహశీల్దార్ వసంతలత, హౌసింగ్ ఎఇ డి.రామ్మూర్తి, ఎంఇఒ చంద్రశేఖర్, ఎపిఒ నాగమణి, ఇంజనీర్లు భరత్‌భూషణ్, ఐజయ్య, విజయకుమార్, ఐకెపి ఎపిఎంతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

నష్టనివారణ చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

ఉరవకొండ వైభవసాయి రైస్‌మిల్లు నిర్వాహణకు రూ.40 లక్షల రుణ మంజూరులో అధికారులు జాప్యం చేస్తున్నందున తమకు రూ.11 లక్షల మేరకు నష్టపరిహారం చెల్లించాలని బాధితురాలు దగ్గుపాటి శౌభాగ్య, శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.4 కోట్లు విలువచేసే రైస్‌మిల్లును అనంతపురం కెనరాబ్యాంక్‌లో 29.09.2017న తాకట్టు పెట్టామన్నారు. తాకట్టు పెట్టి మూడు నెలలు గడుస్తున్నా మంజూరు చేసిన రుణం చెల్లించలేదని విమర్శించారు. రైస్ మిల్లు పనిచేస్తే రోజుకు రూ. 10 వేలు లాభం వస్తుందని తెలిపారు. 90 రోజులకు గానూ రూ.11 లక్షలు నష్టం వాటిల్లిందని ఆ నష్టాన్ని బ్యాంకు అధికారులే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణం రూ.40 లక్షల రుణంతోపాటు రూ.11 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

రామచంద్రాపురంలో పెద్దమ్మ జాతర

ప్రజాశక్తి - కూడేరు

మండలంలోని రామచంద్రాపురం (పొట్టిచెరువు)లో మంగళవారం పెద్దమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం నుంచి ప్రారంభమైన ఈ జాతర మూడురోజుల పాటు కొనసాగుతుందన్నారు. సోమవారం అమ్మవారికి అభిషేకం చేసిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేస్తామని చెప్పారు. మంగళవారం అమ్మవారికి భోనాలు సమర్పించి జాతర కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామస్తులు చెప్పారు.అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



పెద్దమ్మ ఆలయాన్ని అలంకరిస్తున్న దృశ్యం

తీవ్రమైన చలి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ఉదయం సాయంత్రం వేళల్లో బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. చలిగాలులు వీస్తున్నాయి. చలి ప్రభావం రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు గజ..గజ.. వణుకుతున్నారు. మండలంలో చలి ప్రభావంతో ఉష్ణోగ్రతలు పడిపోవడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉదయం 7.30 గంటలైనా పొగమంచు ప్రభావంతో సూర్యుని జాడ కనిపించడం లేదు. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, పొలం పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టపగలు కూడా చల్లచల్లని గాలులు వీస్తుండటంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాయంత్రం 5 గంటలకు చలిగాలులు ప్రారంభమవుతున్నాయి.

జాగ్రత్తలు తీసుకోవాలి

ఐదు ఏళ్లలోపు పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వృద్ధులు, శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారు, మధుమేహం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి. శరీరమంతా కప్పుకునేలా ఉన్ని వస్త్రాలను ధరించాలి. గోరువెచ్చని నీటితో స్నానం చేయటం మంచిది. చర్మం పొడిబారకుండా తేమపెంచే క్రీములు వాడాలి. జలుబు, దగ్గు వస్తే బయటకు వెళ్లకపోవటం మంచిది. చలి తీవ్రత నేపథ్యంలో ఉదయం నడక మానేసి ఇంటిలోనే వ్యాయామం చేయటం ఉత్తమం.

వెంకటరమణయ్య , వైద్యులు

మామూళ్లతో సీనియర్ అసిస్టెంటుకు సన్మానం ..!

ప్రజాశక్తి-ఉరవకొండ టౌన్

ఉరవకొండ తహశీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌గౌడ్‌ను సిబ్బంది ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మానానికి పెద్దఎత్తున రెవెన్యూ సిబ్బంది డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. దాదాపు రూ.2 లక్షల మేరకు స్టోర్ డీలర్ల నుంచి, చౌకబియ్యం అక్రమరవాణాదారుల నుంచి వసూలు చేసి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు విమర్శలున్నాయి. మండలంలో ఎవరైనా ఉద్యోగి విరమణ సందర్భంగా డబ్బులు వసూలు చేసి సన్మానం చేయటం పరిపాటిగా మారింది. గతంలో డిప్యూటీ తహశీల్దారు పదవీ విరమణ సమయంలో రూ.4 లక్షలను అప్పటి తహశీల్దారు ఆదేశాలమేరకు వసూలు చేసినట్లు సమాచారం. వసూలు చేసిన ఆ సొమ్మును దుర్వినియోగం చేశారన్న విషయంపై అధికారుల మధ్య అప్పట్లో విభేదాలు తలెత్తాయి. ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ అయ్యే సమయంలో రెవెన్యూ సిబ్బంది మామూళ్లు వసూలు చేస్తూ ఘన సన్మానాలు జరుపుకోవటం ఏమిటని పలు సంఘాలు విమర్శిస్తున్నాయి. ఒకవైపు జన్మభూమి కార్యక్రమానికి సిద్ధం కావాల్సి ఉండగా ప్రజా సమస్యలు గాలికివదిలేసి అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేసి ఆదివారం ఘన సన్మానం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సిపిఎం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కూడేరు

2018 సంవత్సరం సిపిఎం క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆపార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి.నాగేష్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం దిశగా సిపిఎం ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి కరీమ్‌సాబ్, సీనియర్ నాయకులు వీరభద్రప్ప, ఈరప్ప పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండరు విడుదల చేస్తున్న నాయకులు

2 నుంచి పండుగలా జన్మభూమి- మా ఊరు

కలెక్టర్ జి.వీరపాండియన్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, వార్డుల్లో పండుగలా జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ జి.వీరపాండియన్ పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమ నిర్వహణపై ఆదివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం పాలనలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాలనను ప్రజలకు తెలియజేస్తూనే, ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందజేస్తూనే హక్కులను తెలియజేస్తూ చైతన్యం నింపడానికే ఈఖ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ప్రత్యేకత సంతరించుకుందని అన్నారు. 1003 గ్రామ పంచాయతీలు, 373 మున్సిపల్ వార్డుల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 ప్రధాన అంశాలను అజెండాగా తీసుకుని నిర్వహిస్తున్నామని చెప్పారు. సమస్యలు వస్తే వాటి పరిష్కారమే ప్రధాన ఎజెండాగా నిర్వహిస్తున్నామని చెప్పారు. వచ్చిన అర్జీపై సంబంధిత శాఖ పరిష్కరించి ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే అర్జీ దారునికి మెసేజ్ వెళు తుందన్నారు. ఆ వెంటనే ఫోన్ కాల్ కూడా వెళుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ప్రతి రోజు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశం ఉంటుందని, మన టీవి, తదితర మాధ్యమాల ద్వారా ప్రజలు వీక్షించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 9816 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 2 వేల పించన్‌ల చొప్పున 28000 మందికి పించన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైన అర్హులైన లబ్ధిదారులు ఉంటే గుర్తించి కొత్తగా పించన్ ఇచ్చేందుకు ప్రతి మండలం నోడల్ అధికారికి ముఖ్యమంత్రి అధికారాలు ఇచ్చారని, ఆ రూపంలో 6300 పించన్లు మంజూరు కానున్నాయని తెలిపారు. ఏ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం తక్కువగా ఉందో ఆ గ్రామంలో కలెక్టర్‌గా తాను, అనంతరం గ్రామాల్లో జెసి రమామణి, జెసి-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్, తదితర అధికారులు ఆయా గ్రామాల్లో పల్లె నిద్ర నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. గృహ నిర్మాణాల్లో చాలా వెనుకబడి ఉన్నామని, వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జ్మభూమి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.